విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్
గుంటూరు, పల్నాడు

గురువారం 22 మే 2025 8 పేజీలు

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

- కింది స్థాయి శాఖలపై ప్రత్యేక దృష్టి పెట్టండి
- పార్టీలో యువతకు, కొత్తవారికి అవకాశాలు కల్పించాలి
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ

విశాలాంధ్ర-విజయవాడ: నేడు వేగవంతంగా మారుతున్న రాజకీయ పరిణామాలను దృష్ట్యా ప్రతిఒక్కరు పార్టీ బలోపేతానికి పెద్దఎత్తున కృషి చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ పిలుపునిచ్చారు. బుధవారం పార్టీ నగర కార్యదర్శి జి కోటేశ్వరరావు అధ్యక్షతన విజయవాడలోని దాసరిభవన్‌లో సీపీఐ నగర సమితి కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయైన రామకృష్ణ మాట్లాడుతూ క్రింది స్థాయి శాఖలు బలంగా ఉంటేనే పార్టీ బలంగా ఉంటుందని, చట్టసభలో మన బలాన్ని చూపించాలంటే క్రిందిస్థాయి శాఖలపై దృష్టి పెట్టాలన్నారు. కేవలం సమావేశాలకే పరిమితం కాకుండా సభ్యత్వ నమోదు సమయంలో పార్టీ అభివృద్ధిపై చర్చించుకోవాలని సూచించారు. యువతకు పెద్దపీట వేసి, క్రొత్తవారికి పార్టీలో అవకాశాలు కల్పించాలని అప్పుడే పార్టీ అభివృద్ధికి దోహదపడుతుందన్నారు. కేవలం కొంతమందికే పరిమితం కాకుండా సభ్యత్వాలు పెంచాలని సూచించారు. రాష్ట్రంలో వివిధ ప్రాంతాలు వేగంగా విస్తరిస్తున్న సమయంలో పార్టీ కూడా అంచెలంచలుగా -మిగతా 2 లో ...

గుంటక సాంబిరెడ్డికి రామకృష్ణ, ముప్పాళ్ల, కేవీవీ పరామర్శ

విశాలాంధ్ర-తాడేపల్లి : పెనుమాకలోని వారి నివాసంలో బుధవారం సాయంత్రం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మంగళగిరి నియోజకవర్గ నాయకులు, సీపీఐ సీనియర్ నాయకులు గుంటక సాంబిరెడ్డిని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేవీవీ ప్రసాద్, సీపీఐ కృష్ణా జిల్లా కార్యదర్శి నార్ల వెంకటేశ్వరరావు, మంగళగిరి నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, సహాయ కార్యదర్శి యార్లగడ్డ వెంకటేశ్వరరావు తదితరులు పరామర్శించారు. సాంబిరెడ్డి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

'మసుల బీచ్ ఫెస్ట్-25'కు

పటిష్ట ఏర్పాట్లు

రాష్ట్ర క్రీడాప్రాధికార సంస్థ చైర్మన్ రవి నాయుడు



విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : జూన్ 5 నుండి 8వ తేదీ వరకు మసూల-25 మసూల బీచ్ ఫేస్ట్ జరగనుందని, ఉత్సవాల్లో భాగంగా జలక్రీడలు, బీచ్ కబడ్డీ, బీచ్ వాలీబాల్ పోటీలకు పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నామని, అధికారుల సమన్వయంతో సమర్ధవంతంగా నిర్వహిస్తామని రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ రవి నాయుడు పేర్కొన్నారు. మంగినపూడి బీచ్‌ను అధికారులతో కలిసి సందర్శించి జరుగుతున్న ఏర్పాట్లను రేఖా చిత్రపటం ద్వారా బుధవారం ఏ కార్యక్రమాలు ఎక్కడ నిర్వహిస్తున్న వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శాప్ చైర్మన్ రవి నాయుడు మాట్లాడుతూ గతంలో మచిలీపట్నం అన్నింటికి ప్రధాన కేంద్రంగా ఉండేదని, దురదృష్టవశాత్తు వెనుకబడుతూ వచ్చిందన్నారు. 2014-19లో పూర్వ వైభవాన్ని తీసుకురావడానికి కొల్లు రవీంద్ర అనేక మంచి కార్యక్రమాలు చేపట్టారని, మరలా మంత్రిగా బాధ్యతలు చేపట్టాక పర్యాటక రంగం అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు. మంత్రి కొల్లు రవీంద్ర సూచనల మేరకు బీచ్‌ను సందర్శించామని ఏర్పాట్లను పరిశీలించామని, దేశంలోనే ఉత్తమమైన బీచ్ ఉత్సవాలు నిర్వహించేందుకు కార్యాచరణ ప్రణాళిక -మిగతా 2 లో ...

నిధి భవన్‌లో అగ్ని ప్రమాదం

1భయంతో పరుగులు తీసిన ఉద్యోగులు

రేషన్ కార్డు తిప్పలు!-4

విశాలాంధ్ర-మంగళగిరి: మంగళగిరిలో రాష్ట్ర ఆర్థిక శాఖకు గుండెకాయ లాంటి ఆటోనగర్‌లోని నిధిభవన్ రెండవ అంతస్తులో ఫ్రిడ్జ్ షార్ట్ సర్క్యూట్ అవ్వడంతో దట్టమైన పొగలు వ్యాప్తి చెందాయి. ఒక్కసారిగా పొగలు కమ్ముకోవడంతో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు భయాందోళనతో బయటకు పరుగులు తీశారు. ఈ భవనంలో ఖజానా, వర్క్ అకౌంట్స్, -మిగతా 2 లో ...

ఊరూవాడా యోగాంధ్రా

- 21 నుంచి జూన్ 21వరకు మాసోత్సవాలు
- రెండు కోట్ల మందిని భాగస్వామ్యం చేసేలా కార్యక్రమాలు
- వైద్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎంటి కృష్ణబాబు
- కలెక్టర్ డా. లక్ష్మీశ, ఆయుష్ డైరెక్టర్ కె.దినేష్ కుమార్, మునిసిపల్ కమిషనర్ ధ్యానచంద్ర హాజరు

విశాలాంధ్ర-విజయవాడ: ఆరోగ్యాంధ్రప్రదేశ్ లక్ష్యంగా ఈ నెల 21 నుంచి జూన్ 21 వరకు యోగాంధ్ర పేరుతో ప్రత్యేక ప్రచార, జనజాగృతి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వైద్యశాఖ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు తెలిపారు. బుధవారం కృష్ణానదీ తీరాన హరిత బెరం పార్కు-పున్నమిఘాట్‌లో ఎన్టీఆర్ జిల్లా అధికార యంత్రాంగం, విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో యోగాంధ్ర మాసోత్సవాల ప్రారంభ కార్యక్రమం జరిగింది. ఇందులో వివిధ శాఖల అధికారులు, యోగా ఔత్సాహికులు, ప్రజాప్రతినిధులతో పాటు ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి -మిగతా 2 లో ...

(మొదటి పేజీ తరువాయి)

'మసుల బీచ్ ఫెస్ట్-25'కు పటిష్ఠ ఏర్పాట్లు

రూపొందిస్తున్నామన్నారు. ఈ ఉత్సవాలకు మసుల-25గా నామకరణం చేశామని డాల్ఫిన్ లోగోను ఆవిష్కరించడం జరుగుతుందన్నారు. మత్స్యకారులకు గుర్తుగా ఈ చిహ్నాన్ని మలిచామని, ముఖద్వారంగా అమరావతికి నిర్మిస్తున్న శాశ్వత తోరణం ఆకృతి రాష్ట్ర ముఖ్యమంత్రి ఆలోచనలకు అనుగుణంగా రూపుదిద్దుకోవడం సంతోషదాయకమన్నారు. ఈ ఉత్సవాలకు రాష్ట్రంతో పాటు దేశ వ్యాప్తంగా సాంస్కృతిక, పర్యాటక రంగాల్లో ఉన్న ప్రముఖులను ఆహ్వానిస్తున్నామన్నారు. మన రాష్ట్రానికి అతి పెద్ద సంపద సముద్ర తీరమని, ఈ తీర ప్రాంతాన్ని ఉపయోగించుకొని పర్యాటక రంగాన్ని ఎలా అభివృద్ధి చేయాలని మంత్రి ఆలోచిస్తున్నారని, అందరినీ సమన్వయం చేసుకొని సమర్థవంతంగా మసుల ఫెస్ట్-25ను నిర్వహించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ పర్యటనలో మెప్మాపీడీ సాయిబాబు, డిఎస్‌డిఓ ఝాన్సీలక్ష్మి, విజయవాడ క్రీడల అధికారి కోటేశ్వరరావు, తహసీల్దార్ హరినాథ్, జలక్రీడల జిల్లా అధ్యక్షులు దావులూరి సురేంద్రబాబు, ఫిలిం ఆర్ట్ డైరెక్టర్ రమణ వంక తదితర అధికారులు, అనధికారులు పాల్గొన్నారు.

నిధి భవన్‌లో అగ్ని ప్రమాదం

పే అండ్ అకౌంట్స్, స్టేట్ ఆడిట్, ఏపీ సిఎఫ్ఎస్, ఎం ఏపీజీ ఎఎల్ఐ విభాగాలు ఉన్నాయి. భవనంలో దాదాపుగా 400 మంది ఉద్యోగులు ఉన్నారు. ఐదంతస్తులున్న నిధి భవనంలో విద్యుత్ ఘాతంతో క్షణంలోనే దట్టమైన పగలు వ్యాపించాయి. వెంటనే ఫైర్ సిబ్బందికి సమాచారం తెలియజేయడంతో హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని నిధి భవనంలోకి ఫైర్ సిబ్బంది ప్రవేశించేందుకు సరైన మార్గం లేక దట్టమైన పొగలను అదుపు చేసేందుకు అద్దాలు పగలగొట్టి లోనికి ప్రవేశించారు. మంటలు ఎగిసిపడటంతో కంప్యూటర్లు కాలిపోయి ఉండవచ్చని అధికారులు భావిస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగుల జీతభత్యాలు, వివిధ శాఖలకు సంబంధించిన లావాదేవీల బిల్లులు నిధి భవన్ లోనే ఉంటాయి. ఆన్ లైన్ వ్యవస్థే అయినప్పటికీ కంప్యూటర్లు మొత్తం కాలిపోవడంతో సమాచారం కోల్పోయే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. జరిగిన సంఘటనపై నిధి భవన్లో అకౌంట్ ఆఫీసర్ ఏపీ ఎఫ్ సివి రమణ మాట్లాడుతూ ఆటోనగర్ లోని నిధి భవనం రెండవ అంతస్తులో ఉదయం 10 గంటల 40 నిమిషాలకు ఫ్రిడ్జ్ షార్ట్ సర్క్యూట్ అవ్వటంతో ఒక్కసారిగా పొగలు అలుముకున్నాయని అన్నారు. సంఘటన జరిగిన వెంటనే పోలీసులకు, ఫైర్ సిబ్బందికి వెంటనే సమాచారాన్ని తెలియజేశామన్నారు. విధులు నిర్వహిస్తున్న ఐదు అంతస్తులోని ఉద్యోగులు క్రిందకు క్షేమంగా చేరుకున్నారని చెప్పారు. పొగలు అదుపు చేసేందుకు మొదటి అంతస్తుకు చేరలేక ఫైర్ సిబ్బంది అద్దాలను పగలగొట్టాల్సిన పరిస్థితి ఏర్పడ్డదని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఫైనాన్స్ బాధ్యతలు నిర్వహించే నిధి బిల్డింగ్ కార్యాలయానికి ఫైర్ సేఫ్టీని మెరుగుపరచాల్సిన అవసరం ఉందన్నారు. ఆన్లైన్ సిస్టం కావటంతో కంప్యూటర్స్, ల్యాప్ టాప్స్ కు జరిగిన నష్టం పై అంచనా వేసేందుకు కొంత సమయం పడుతుందని వారు తెలియజేశారు. దానికి సంబంధించిన ఫైలు అక్కడే ఉన్న ఎటువంటి ప్రాణనష్టం జరగలేదు. కానీ కంప్యూటర్లు , హార్డ్ డిస్కులు, సిపియూలు, మానిటర్లు ఎంత మేరకు అయ్యాయో తెలియాల్సి ఉందని సివి రమణ అన్నారు.

ఘటన స్థలాన్ని పరిశీలించిన మంత్రి పయ్యావుల కేశవులు

మంగళగిరి నిధిభవన్లో అగ్ని ప్రమాద ఘటనపై ఆర్థిక శాఖామంత్రి పైపుల కేశవ్ ఆరా తీశారు. ప్రమాదానికి గల కారణాలపై అధికారులను వివరణ కోరారు. ప్రమాదం ఇతర కార్యాలయాలకు వ్యాపించకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని మంత్రి స్వయంగా వెళ్లి పరిశీలించి ఆదేశాలను జారీ చేశారు. ఘటనకు సంబంధించి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. భవనంలో ఫైర్ సేఫ్టీ లేకపోవటం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఊరూవాడా యోగాంధ్రా

ఎం.టి.కృష్ణబాబు, ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, ఆయుష్ డైరెక్టర్ కె.దినేష్ కుమార్, విజయవాడ మునిసిపల్ కమిషనర్ ధ్యానచంద్ర పాల్గొనగా యోగా ట్రైనర్ రామాంజనేయులు యోగా ప్రయోజనాలతో పాటు పతంజలి యోగ సూత్రాలను వివరించి, యోగాభ్యాసనాలు చేయించారు. అనంతరం కృష్ణబాబు మాట్లాడుతూ యోగా ప్రయోజనాలపై అవగాహన పెంపొందించుకొని, జీవితాంతం ప్రజలు తమ జీవన మార్గంలో యోగాను భాగం చేసుకునేలా ప్రోత్సహించేందుకు ముఖ్యమంత్రి మార్గనిర్దేశనంతో నెలరోజుల పాటు ఊరూవాడా ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. దాదాపు రెండు కోట్ల మంది ఈ కార్యక్రమాల్లో భాగస్వాములను చేసేందుకు కృషిచేస్తున్నామన్నారు. నిపుణులు రూపొందించిన 45 నిమిషాల నిడివితో ఉన్న కామన్ యోగా ప్రోటోకాల్ ఆధారంగా ఔత్సాహికులకు శిక్షణ ఇవ్వనున్నామని.. వారికి సర్టిఫికెట్లు అందజేయనున్నామని కృష్ణబాబు తెలిపారు. స్వర్ణాంధ్ర సాకారం దిశగా యోగాంధ్ర ఓ గొప్ప ముందడుగు అని జిల్లా కలెక్టర్ లక్ష్మీశ అన్నారు. నెల రోజుల యోగాంధ్ర కార్యాచరణలో భాగంగా గ్రామ, వార్డు సచివాలయాలతో పాటు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో యోగా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. బాపూ మ్యూజియం, కొండపల్లి ఖిల్లా, గాంధీ హిల్ వంటి చారిత్రక, పర్యాటక ప్రాంతాల్లోనూ యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహించనున్నామన్నారు.

అందని ద్రాక్షలా టిడ్కో ఇళ్లు

సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్

విశాలాంధ్ర-తిరువూరు: తిరువూరు పట్టణంలో 1,536 టిడ్కో గృహాలు అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారాయని, లబ్ధిదారులకు వెంటనే ఎన్డీఏ కూటమి ప్రభుత్వం టిడ్కో గృహాలు ఇవ్వాలని సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ తెలిపారు. స్థానిక సుంకర వీరభద్ర భవనంలో సీపీఐ తిరువూరు మండల, పట్టణ రెండవ మహాసభను సీపీఐ కార్యవర్గ సభ్యులు ఎస్.కె నాగుల్‌మీరా (కార్పెంటర్) అధ్యక్షతన నిర్వహించారు. మహాసభకు ముఖ్యఅతిథిగా సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ పాల్గొని మండల, పట్టణ కార్యదర్శులను అధ్యక్షుడిని ఎన్నుకున్నారు. ముందుగా సీపీఐ సీనియర్ నాయకులు అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దోనేపూడి శంకర్, సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తూము కృష్ణయ్య, దళిత హక్కుల పోరాట సమితి నాయకులు బుడ్డి రాయప్ప, సీపీఐ నియోజకవర్గం కార్యదర్శి ఎస్.కె నాగుల్ మీరా, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుకూరి వెంకటేశ్వరరావు, తిరువూరు మండల నూతన కమిటీ సభ్యుల పేర్లను వెల్లడించారు. సీపీఐ తిరువూరు మండల కార్యదర్శిగా నరసింహాద్రి వనమాలి ఎన్నుకున్నారు. తిరువూరు రూరల్ కమిటీ సభ్యులుగా దాసం అమర్‌నాథ్, పగిడిపల్లి రవి, సైరపు వెంకటేశ్వరరావు, గోపిశెట్టి వెంకటేశ్వరరావు, మైల ఆంజనేయులు, మారిపోగు పుల్లయ్య ఎన్నుకున్నారు. తిరువూరు నూతన పట్టణ కమిటీలో సీపీఐ తిరువూరు పట్టణ కార్యదర్శిగా మాలపాటి ఉదయ్ ఎన్నుకోగా కమిటీ సభ్యులుగా ఎస్.కె నాగుల్ మీరా (కార్పెంటర్), బాణాల అశోక్, ఎస్.కె మస్తాన్, ఎస్ఐ సుభాని, ఎస్.కె హసన్, మరియమ్మ, బత్తుల వెంకటేష్, పాలకుర్తి సునీల్, మేడేపల్లి నరసింహారావు, పి రామకృష్ణ, పల్లపు మురళి, తోట పిచ్చయ్య కమిటీ సభ్యులుగా ఎన్నికున్నారు. పట్టణంలో గత కొన్ని ఏళ్లగా సరియైన డ్రైనేజీ వ్యవస్థ లేనందువలన కొద్దిపాటి వర్షానికి పట్టణం మొత్తం నీటితో మునిగిపోతుందని పట్టణంలో సరైన డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే పట్టణంలో అంతర్గత రోడ్లు కూడా అస్తవ్యస్తంగా ఉన్నాయని అన్నారు. తిరువూరు నియోజకవర్గ స్థాయిలో కృష్ణా జలాలను ప్రతి ఇంటికి అందేలా చూడాలని డిమాండ్ చేశారు. తిరువూరు పరిసర ప్రాంతాలలో సిలికాన్, ఫ్లోరైడ్ సమస్యలతో వచ్చే ప్రజల సంఖ్య అధికంగా ఉన్నందున వారికి కనీస సదుపాయాలు ఏర్పాటు చేసి సురక్షితమైన నీరు, పోషక ఆహారాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. నియోజకవర్గ స్థాయిలో దూర ప్రాంతం నుంచి డయాలసిస్ సెంటర్‌కి వచ్చి తిరువూరు పట్టణ ప్రభుత్వ వైద్యశాలలో ట్రీట్మెంట్ పొందుతున్న బాధితులకి కనీస సదుపాయాలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ సభ్యులు, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ సుభాని, తిరువూరు మండల, పట్టణ పార్టీ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

ఎదగాలన్నారు. అమరావతి రాజధాని నేపథ్యంలో విజయవాడ నగరం విపరీతంగా పెరుగుతోందని దానికి అనుగుణంగా ఆయా శాఖలను, సంఘాలను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. పార్టీకి విజయవాడకు ప్రత్యేక అనుబంధం ఉందని నగర మేయర్‌గా పాలన అందించడంలో ప్రముఖ పాత్ర పోషించామని గుర్తు చేశారు. దీని గురించి మనం గర్వంగా చెప్పుకుంటున్నామని చెప్పారు. కేవలం విజయవాడకు కాకుండా జిల్లాలు, రాష్ట్రా వ్యాప్తంగా బ్రాంచిలను శాఖలను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. 11సంవత్సరాలుగా కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రజలకు ఒక్క మేలు కూడా చేయలేకపోతుందని, కేవలం మత రాజకీయాలకు పెద్దపీట వేసి విభేదాలు సృష్టిస్తోందన్నారు. దేశంలో పేదరికం రోజురోజుకు పెరిపోతుందని పేదరికం నిర్మూలన విషయంలో బీజేపీ ప్రభుత్వం చేసిందేమీ లేదన్నారు. వియత్నంలో మన పార్టీ అధికారంలో ఉన్న వియత్నం రోజురోజుకు అభివృద్ధి చెందుతోందని, పేదరికం తగ్గించి అభివృద్ధి పథంలో దూసుకుపోతుందన్నారు. జమ్ముకాశ్మీర్ లో జరిగిన ఘటన చాలా విచారకరం. ప్రమాదం పొంచిఉందని తెలిసి కూడా పర్యాటలకు ఎందుకు అనుమతించారని కాంగ్రెస్ పార్టీ ప్రశ్నిస్తున్న పరిస్తితి ఉందన్నారు. భారత్, పాకిస్తాన్ మధ్య జరిగిన యుద్ధం విషయంలో అమెరికా జోక్యం సరికాదన్నారు. ముస్లింలకు, క్రైస్తవులకు వ్యతిరేకంగా హిందులను రేచ్చగొట్టి ఓట్లు కోసం రాజకీయా చేస్తోందని, దేశాన్ని అంబానీ, అదానీలకు దోచిపెట్టి ఎన్నికలను జరిపించుకోవాలని ఆలోచన తప్పితే దేశానికి మేలు చేసింది ఒక్కటి లేదని విమర్శించారు. నేటి తరుణంలో దేశ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించాల్సిన అవసరం బాధ్యత లౌకికశక్తులుగా మనపై ఉందన్నారు. బీజేపీకి వ్యతిరేకంగా మాట్లాడేది కేవలం సీపీఐ, సీపీఎం మాత్రమేనని అన్నారు. పార్టీ ఆలిఇండియా మహాసభలు సెప్టెంబర్ 21 నుంచి 25 వరకు చండీగర్‌లో జరుగుతున్నాయని, వాటికి ముందుకు రాష్ట్ర మహాసభలు ఆగస్టు 23, 24, 25 తేదీల్లో ఒంగోలు జరుగుతున్నాయని తెలిపారు. అన్ని ప్రాంతాల్లో క్రిందిస్థాయిలో కూడా మహాసభలు జరుపుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ మాట్లాడుతూ పార్టీ మహాసభల పర్వం జరుగుతున్న నేపధ్యంలో ప్రతిఒక్కరు పార్టీ పిలుపు మేరకు పనిచేయాలని సూచించారు. ఎన్టీఆర్ జిల్లా రెండవ మహాసభ జగ్గయ్యపేటలో నిర్వహిస్తున్నామని, అలాగే విజయవాడ మహాసభలు జూన్ 4,5 తేదీల్లో జరపాలని పార్టీ సూచించినట్లు తెలిపారు. 100సంవత్సరాల చరిత్ర ఉన్న పార్టీలో పనిచేస్తున్నందున్న మనం ఎంతో గర్వపడాలని దానికి అనుగుణంగా పార్టీ బలోపేతానికి పార్టీ సభ్యాత్వాలు , క్రొత్తవారికి అవకాశాలు కల్పించడానికి కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతానికి తీసుకుకోవసల్సిన చర్యలు,పలు అంశాలపై చర్చించి పలు తీర్మానాలు చేశారు. ఈ సమావేశంలో నగర సహాయ కార్యదర్శి లంకా దుర్గారావు, నగర సమితి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కొల్లి సేవలు మరువలేనివి

విశాలాంధ్ర-ఎ కొండూరు : ప్రముఖ కమ్యూనిస్ట్ పార్టీ నాయకులు రైతు బాంధవుడు కొల్లి నాగేశ్వరరావు నాల్గవ వర్ధంతిని ఎ.కొండూరు మండలం గొల్లమండల గ్రామంలో బుధవారం ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతుల సంఘం ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల దేవిడ్ పాల్గొని మాట్లాడుతూ కొల్లి నాగేశ్వరరావు ఉమ్మడి కృష్ణా జిల్లాలో సీపీఐ కార్యదర్శిగా సుదీర్ఘకాలం పనిచేశారని వేలాది ఎకరాల బంజర్లు అటవీ బంజరు భూములు ఎర్రజెండా చేతపట్టి గిరిజనులను భూమి లేని నిరుపేదలను సమీకరించి భూ ఆక్రమణ చేసి పోరాటం నడిపి పంపిణీ చేసి ఎర్రజెండాకు వన్నె తెచ్చి పేదప్రజల జీవితాల్లో వెలుగులు నింపారని ఆయన సేవలను కొనియాడారు. ప్రధానంగా ఆయన జీవితకాలం రైతులు రైతు సమస్యలపరిష్కారానికి పరితపించి పనిచేశారని ఆయన అన్నారు. తన జీవిత చరమాంకంలో కూడా ప్రజల గురించి ఆలోచించి వారి జీవితాల్లో చెరగని స్థానాన్ని సంపాదించుకొని అమరజీవి అయినారనిఅయన సేవలను కొనియాడారు రైతుసంఘం సీనియర్ నాయకులు దాడి ఆదినారాయణ మాట్లడుతూ మండలంలోని గొల్లమండల అటవీ బంజరు 700 ఎకరాలు ఆక్రమించి మొక్కవోని ధైర్యంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొని భూమిని సాధించి పేదలకు పంపిణీ చేసారని అన్నారు వృద్దాప్యంలో కూడ ప్రాజెక్టులు సాగునీటికోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కదిలించి ఎక్కడ ఏది అవసరమో రాజీ పడకుండా పోరాటంచేసి సాధించిన ఘనత కొల్లి నాగేశ్వరరావుకే దక్కుతుందని అయన తెలిపారు ఈ కార్యక్రమంలో కొప్పెర వెంకటేశ్వరరావు, బడుగు సాంబయ్య, మరేశ్వరరావు, వీరమళ్ల నాగరాజు, చిల్లిముంత రాజు, భూక్యా ధన్సంగ్, తదితరులు పాల్గొన్నారు.

నేడు సీపీఐ తిరువూరు నియోజకవర్గ రెండవ మహాసభ

విశాలాంధ్ర-తిరువూరు: భారత కమ్యూనిస్టు పార్టీ తిరువూరు నియోజకవర్గ రెండవ మహాసభ ఈ నెల 23వ తేదీన జరుగుతుందని, జయప్రదం చేయాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఎస్‌కే నాగుల్‌మీరా తెలిపారు. స్థానిక సుంకర వీరభద్ర భవనం సీపీఐ కార్యాలయంలో బుధవారం ఆయన నాగుల్‌మీరా మాట్లాడుతూ 100 సంవత్సరాల పోరాట చరిత్ర గలిగిన భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ రాష్ట్ర, జిల్లా మహాసభలు జరుగుతున్న నేపథ్యంలో తిరువూరు రెండవ మహాసభ జరుగుతుందని, ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ, ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్, మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెనుమత్స దుర్గాభవాని, సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తూము కృష్ణయ్య, ఎన్టీఆర్ జిల్లా సమితి కార్యవర్గ సభ్యులు చిలుకూరి వెంకటేశ్వరరావు, పట్టణ కార్యదర్శి మాలపాటి ఉదయ్ పాల్గొననున్నారని తెలిపారు. పార్టీ సభ్యులు, నియోజకవర్గస్థాయి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సానుభూతిపరులు, ప్రజలు హాజరై ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని నాగుల్‌మీరా తెలిపారు.

సుకుమారన్ మృతికి ఇస్కఫ్ సంతాపం

విశాలాంధ్ర-విజయవాడ: భారత సాంస్కృతిక సహకార స్నేహ సంఘం ఇస్కఫ్ రాష్ట్ర అధ్యక్షులు జాతీయ కార్యదర్శి టి ఎస్ సుకుమారన్ (77) అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం రాత్రి విశాఖపట్నంలో మరణించారు. టెలికాం సంస్థలో అధికారిగా, సీపీఐ నాయకునిగా విశాఖ సహకార కేంద్ర బ్యాంకు సలహాదారుగా అనేక బాధ్యతలు నిర్వహించారు. ఆరోగ్యం అంతగా సహకరించక పోయినా గత ఏప్రిల్ 26,27 లలో మదనపల్లిలో జరిగిన ఇస్కఫ్ రాష్ట్ర మహాసభలు నిర్వహించారు. సోషలిస్టు కమ్యూనిస్టు దేశాల మధ్య శాంతి, సాంస్కృతిక స్నేహ సంబంధాలు, పర్యావరణ పరిరక్షణ లో అనేక సేవలు మరువలేనివి అని ఇస్కఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాగితాల రాజశేఖర్ తెలిపారు. అంత్యక్రియలు విశాఖలో బుధవారం సాయంత్రం నిర్వహించారు. ఆయన మరణంపై ఇస్కఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాగితాల రాజశేఖర్ రాష్ట్ర కమిటీ సభ్యులు ఆర్ పిచ్చయ్య, మోతుకూరి అరుణకుమార్, పరుచూరి అజయ్‌కుమార్, బుద్ధవరపు వెంకట్రావు, ఆజాం లు సంతాపం తెలిపారు.

అక్రమ ఇసుక నిల్వలు సీజ్

విశాలాంధ్ర-వీరులపాడు : మండలంలోని బోడవాడలో అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుకను బుధవారం మండల రెవెన్యూ అధికారులు సీజ్ చేశారు. డిప్యూటీ తహసిల్దార్ నాగరాజు మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించి అక్రమ వ్యాపారం చేస్తే ఉపేక్షించేది లేదని అన్నారు. బోడవాడ పరిధిలోని ఖాళీ స్థలంలో నిల్వ ఉంచిన సుమారు 30 టక్కుల ఇసుకను ఆర్‌ఐ సంధ్య స్థానిక వీఆర్వో శ్రీనివాస్ లతో కలిసి సీజ్ చేశారు. ఈ ఇసుక మొత్తాన్ని స్థానిక తహసిల్దార్ కార్యాలయానికి తరలిస్తున్నట్లు డిప్యూటీ తహశీల్దార్ నాగరాజు తెలిపారు.

అధ్వానంగా రహదారులు

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలంలో వర్షాలతో ఆర్‌అండ్‌బి రహదారులు ప్రమాదాలకు నిలయంగా మారాయి. మొవ్వలో బస్‌స్టేషన్ సమీపంలో ప్రధాన రహదారి గోతులమయంగా మారి వాహనాలు రాకపోకలకు ఇబ్బందులుగా తయారైంది. కూచిపూడి పెదపూడి, బార్లపూడి, భట్లపెనుమర్రు, అయ్యంకి తదితర గ్రామాల్లోని రోడ్లు అధ్వానంగా ఉన్నాయి. అధికారులు స్పందించి యుద్ధ ప్రాతిపదికన రోడ్లకు మరమ్మతులు చేయాలని కోరుతున్నారు.

ఇంట్లో నిద్రిస్తున్న మహిళ మెడలో బంగారు చైన్ చోరీ

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): ఇంట్లో నిద్రిస్తున్న మహిళ మెడలో బంగారు చైన్ చోరీ జరిగింది. ఈఘటన బుధవారం విజయవాడ గుణదల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. మధురనగర్ రమాదేవి పబ్లిక్ స్కూల్‌లో సూర్యనారాయణ రాజు కుటుంబ నివాసముంటుంది. అతను భార్య పిల్లలతో కలిసి బెడ్‌రూమ్ నిద్రపోయాడు. అతని తల్లి తలుపులు వేయకుండా అక్కడే నిద్రపోయింది. దీంతో గుర్తుతెలియని వ్యక్తి ఇంట్లో ప్రవేశించి ఆమె మెడలోని సుమారు 20గ్రాముల బంగారు చైన్ లాక్కొని పారిపోయాడు. ఈమేరకు బాధితులు పోలీసులను ఆశ్రయించారు.

అప్రమత్తంగా లేకుంటే అంతా బుగ్గే

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : అగ్నిప్రమాదాల పట్ల అప్రమత్తంగా లేకుంటే అంతా బుగ్గేనని జిల్లా ఫైర్ ఆఫీసర్ మాల్యాద్రి హెచ్చరించారు. నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు అగ్ని ప్రమా దాల నివారణ కార్యక్రమంలో భాగంగా వీఎంసీ సిబ్బంది నగరంలోని పలు ప్రాంతాల్లో బుధవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా అగ్ని ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన ముంద జాగ్రత్త చర్యలపై అవగాహన కల్పించారు. నగరంలోని పలు షాపింగ్ మాల్స్, వాణిజ్య సముదాయాలను పరిశీలించి అగ్ని ప్రమాద నిరోధక పరికరాలను ఎలా ఉపయోగించాలి, అగ్ని ప్రమాదం జరిగినప్పుడు మంటలను ఎలా ఆర్పాలి, ఏపీ పరికరాలను ఉపయోగించాలి, ఫైర్ స్ప్రింక్లర్స్, స్మోక్ డిటెక్టర్స్, ఎక్కడెక్కడ అమర్చాలి, వాటి వలన స్మోక్ అలారం ఎలా పని చేస్తుంది, అగ్ని ప్రమాదం జరగకుండా కాంప్లెక్స్ చుట్టూ ఏపీ ఫైర్ సేఫ్టీ మెజర్స్ ఉండాలి తదితర విషయాలపై అవగాహన కల్పించారు. రీజినల్ ఫైర్ ఆఫీసర్ వెంకటేశ్వరరావు, స్టేషన్ ఫైర్ ఆఫీసర్ రాజా, ఎన్టీఆర్ షాపింగ్ కాంప్లెక్స్ వ్యాపారస్తులు పాల్గొన్నారు.

గడువులోగా స్పందించకుంటే చర్యలు

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : ప్రమాదకరంగా అస్తవ్యస్తంగా వేలాడుతున్న ఇంటర్నెట్, కేబుల్ వైర్లను సూచించిన గడువులోగా తొలగించకపోతే ఏపీఎంసీ చట్ట ప్రకారం చర్యలు తీసుకోవటం జరుగుతుందని నగరపాలక సంస్థ అసిస్టెంట్ సిటీ ప్లానర్-3 బుధవారం ఓ ప్రకటనలో హెచ్చరించారు. ఈనెల 5, 17 తేదీల్లో నగరంలోని సిటీకేబుల్, ఇంటర్నెట్ ఆపరేటర్లకు వీఎంసీ చీఫ్ సిటీ ప్లానర్ ప్రత్యేక సమావేశాలు నిర్వహించి సమస్యలను వారి దృష్టికి తీసుకురావటం జరిగిందన్నారు. కాని నేటి వరకు సిటీకేబుల్, ఇంటర్నెట్ ఆపరేటర్లు ఎలాంటి చర్యలు తీసుకోలేదని, ఈ ప్రకటన వెలువడిన మూడు రోజుల్లో ఆపరేటర్లు స్పందించి చర్యలు కోవాలన్నారు. లేని పక్షంలో నగరపాలక సంస్థ అధికారులు స్పందించి ఎలాంటి ముందస్తు నోటీసులు లేకుండా ఏపీ ఎంసీ చట్టం ప్రకారం అవసరమైన చర్యలు తీసుకోవటం జరుగుతుందని హెచ్చరించారు.

ఛీటింగ్ కేసులో రెండేళ్ల జైలు శిక్ష

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): చీటింగ్ కేసులో నిందితుడికి రెండేళ్ల జైలు శిక్ష విధిస్తూ 2వ అడిషనల్ చీఫ్ జుడిషియల్ మెజిస్ట్రేట్ కోర్టు జడ్జీ నెట్టం రాధిక తీర్పు వెల్లడించారు. కృష్ణలంకకు చెందిన ఓ వ్యక్తి తన తల్లి బ్యాంక్ ఖాతాకు రూ.3లక్షలు డిపాజిట్ చేశాడు. ఆ ఖాతా నెంబర్‌ను చివరి ఒక అంకెను తప్పుగా పడటంతో మచిలీపట్నంకు చెందిన భవిశెట్టి సురేంద్రబాబుకు ఖాతాసులో డబ్బు జమ అయింది. వెంటనే బాధితుడు ఫోన్‌లో మాట్లాడి తమ డబ్బు తిరిగివ్వాలని అన్నాడు. ఆ డబ్బుతో తన బంగారు అభరణాలు విడిపించుకుని బాధితుడికి డబ్బులు ఇవ్వలేదు. దీంతో బాధితుడు ఫిర్యాదు మేరకు కృష్ణలంక పోలీసులు 2017 సంవత్సరంలో కేసు నమోదు చేసి అరెస్టు చేశారు. నిందితుడి పై నేరం రుజువుకావడంతో రెండు సంవత్సరాలు జైలు శిక్షతో పాటు రూ.10వేలు జరిమానాను విధించారు. జరిమానా నుండి బాధితుడికి రూ.9వేలు ఇవ్వాలని ఆదేశాలు ఇచ్చారు. ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరుపున వై.సత్యవాణి, సియంఎస్ ఇన్‌స్పెక్టర్ పి.జగదీశ్వరరావు, ప్రస్తుత కృష్ణలంక సీఐ ఎస్‌వీవీ నాగరాజు, అప్పటి ఎస్సై టీ.మురళి, సియంఎస్ సిబ్బంది పర్యవేక్షణలో 8 మంది సాక్షులను విచారించారు.

24 గంటలు అందుబాటులో ఈ-చలాన్

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): వాహనదారుల పెండింగ్ చలాన్లను చెల్లించేందుకు 24 గంటలు ఈ-చలాన్ అందుబాటులో ఉంటుందని నగర పోలీస్ శాఖ బుధవారం పేర్కొన్నారు. వాహనదారులకు, ప్రజలకు పోలీస్ సేవలు చేరువ చేయాలనే ఉద్దేశంతో నగర పోలీస్ కమిషనర్ ఎస్వీ.రాజశేఖర్ బాబు ఆదేశాల మేరకు ఈ చలాన్ కార్యాలయాన్ని ఆధునీకరించి సూర్యారావు పేట పోలీస్ స్టేషన్ అవరణ నుంచి ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం ఎదురుగా ఉన్న వ్యాస్ కాంప్లెక్స్‌లోని మూడవ అంతస్తులో మార్పడం జరిగిందని పేర్కొన్నారు. 24గంటలు సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు.

రాజీవ్ గాంధీ వర్ధంతి

విశాలాంధ్ర-గంపలగూడెం : గంపలగూడెం మండలం పెనుగొలను లో బుధవారం షిరిడి సాయిబాబా సేవా కమిటీ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలవేసినివాళు లర్పించారు. రాజీవ్ గాంధీ వర్ధంతి రోజున దేశ వ్యాప్తంగా జాతీయ తీవ్రవాద వ్యతిరేక దినోత్సవం గా జరుపుకుంటున్నామని, రాజీవ్ గాంధీ ఇండియాలో టెలికామ్ , కంప్యూటర్ విప్లవాలకు నాంది పలికారని పలువురు తెలిపారు.

రైల్వే ప్రాజెక్టుల నిర్మాణాలకు రూ.400 కోట్లు : ఎమ్మెల్యే వెనిగండ్ల

విశాలాంధ్ర-గుడివాడ : గుడివాడలో రైల్వే గేట్ల సమస్యల శాశ్వత పరిష్కారానికి, ఎంపీ బాలశౌరి కృషితో నియోజకవర్గంలో 8 ప్రాజెక్టులకు రూ.400 కోట్ల నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము తెలిపారు. బుధవారం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, ఆర్డీవో బాలసుబ్రహ్మణ్యం, రైల్వే, నేషనల్ హైవే, రెవెన్యూ, మోర్తు శాఖల అధికారులతో ఎమ్మెల్యే వెనిగండ్ల సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తు అవసరాలు, స్థానిక సానుకూలతలను దృష్టిలో ఉంచుకొని నియోజకవర్గంలోని 8 గేట్ల వద్ద ఆర్.ఓ.బి మరియు ఆర్.యు.బిల నిర్మాణ ప్రాజెక్టులను నిర్మిస్తున్నట్లు పేర్కొన్నారు. రైల్వే గతి శక్తి పథకంలో భాగంగా రూ.400 కోట్ల నిధులతో నిర్మాణాలను చేపట్టనున్నట్లు తెలిపారు. రైల్వే గేట్ల వద్ద ప్రాజెక్టుల నిర్మాణానికి అవసరమైన భూసేకరణ, తదితర ఇబ్బందులను రెవెన్యూ మరియు ఎన్.హెచ్.ఐ అధికారులు గూగుల్ మ్యాప్‌తో వివరించారు. గేట్ల వద్ద ఆర్‌ఓబి మరియు అండర్ బిడ్జిల నిర్మాణాలకు ఉన్న అనుకూలతలు రైల్వే శాఖ సీనియర్ సెక్షన్ ఇంజనీర్ శ్రీనివాసరావు తెలిపారు. ప్రాజెక్టుల నిర్మాణానికి డీపీఆర్‌ల సిద్ధం, రైల్వేలోని వివిధ శాఖల అధికారుల ప్రాజెక్టుల క్షేత్రస్థాయి పరిశీలన తదితర అంశాలను ఆయన వివరించారు.

8చోట్ల నిర్మాణాలకు నిర్ణయం

గుడివాడ పట్టణంలోని బేతవోలు - ధనియాల పేట గేట్లను కలుపుతూ వై జంక్షన్ బ్రిడ్జి, మందపాడు రైల్వే గేటు వద్ద ఐ ఆకారంలో అండర్ బ్రిడ్జి నిర్మాణానికి నిర్ణయించామన్నారు. కేటీఆర్ కళాశాల రోడ్డులో గల గేటు పై ఆర్‌ఓబి నిర్మించాలని ప్రతిపాదనలు వచ్చిన స్థానిక పరిసరాల పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని అండర్ బ్రిడ్జి నిర్మాణానికే మొగ్గు చూపామన్నారు. రూరల్ మండలంలోని బొమ్ములూరులోని గేటు వద్ద రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని పొలాలకు రోడ్డు, మోటూరు రైల్వే గేటు వద్ద ఓవర్ బ్రిడ్జి నిర్మిస్తున్నట్లు తెలిపారు. గుడ్లవల్లేరు మండలంలోని గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాల వద్ద ఆర్‌ఓబి మరియు అండర్ బ్రిడ్జి, డోకిపర్రు గేటు వద్ద ఓవర్ బ్రిడ్జి, వడ్లమన్నాడు గేటు వద్ద అండర్ బ్రిడ్జి నిర్మించనున్నట్లు ఎమ్మెల్యే రాము చెప్పారు. ఈ సమావేశంలో గుడివాడ డీఎస్పీ వి. ధీరజ్ వినీల్, పట్టణ టీడీపీ అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, ఎన్.హెచ్.ఎ. డి ఈ సత్యనారాయణ, ఏ.ఈ శరత్ చంద్ర, కన్సల్టెన్సీ సంస్థ ప్రతినిధులు నిరంజనరావు, ఆర్.అండ్.బి డి.ఇ కామేశ్వరరావు, మోర్తు శాఖ అధికారి వెంకట్, టూటౌన్, రూరల్ సీఐలు నాగ దుర్గాప్రసాద్, సోమేశ్వరరావు, రైల్వే, రెవెన్యూ, తదితర అధికారులు పాల్గొన్నారు.

రేషన్ కార్డు తిప్పలు!

- పేర్ల తొలగించేందుకు నానా తంటాలు
- సర్వర్లు పనిచేయక ఇబ్బందులు
- ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రదక్షిణలు
- హౌస్ హోల్డ్ మ్యాపింగ్ ఉంటేనే కొత్త రేషన్ కార్డు మంజూరు

రేషన్ కార్డు కష్టాలు ప్రజలను మరింత కుంగ దీస్తున్నాయి. నూతన రేషన్ కార్డులకు కూటమి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చి దాదాపు వారం రోజులు అవుతుంది. అయినా రేషన్‌కార్డు సమస్యలు మాత్రం తొలగడం లేదు. కొత్త రేషన్‌కార్డు కోసం ప్రజలు సచివాలయాల చుట్టూ తిరుగుతున్నారు.

విశాలాంధ్ర-ఎ కొండూరు/కంచికచర్ల : కొత్త రేషన్ కార్డు మంజూరు దేవుడెరుగు పాత కార్డులో పేర్లు తొలగింపు పరిస్థితి గందరగోళంగా మారింది. రేషన్ కార్డు కలిగిన కుటుంబంలో వివాహ బంధాలతో కొత్తగా ఏర్పాటు అయిన కుటుంబాలు కొత్త కార్డులు కోసం దరఖాస్తు చేసుకునేందుకు నానా తిప్పలు పడుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో అయితే ఒకరోజు రేషన్ కార్డ్ సైట్ పనిచేస్తే మరొక రోజు మొరాయించడంతో లబ్ధిదారులు నానా అగచాట్లు పడుతున్నారు. ఆడపిల్లకు పెళ్లి చేసి అత్తవారిం టికి పంపితే అక్కడ నూతన కార్డు మంజూరుకు ఇక్కడ ఉన్న రేషన్ కార్డులో డిలీట్ ఆప్షన్ లేకపోవడంతో తిప్పలు తప్పడం లేదని అంటున్నారు. రేషన్ కార్డులో పేరును డిలీట్ చేయాలంటే చనిపోతేనే డిలీట్ ఆప్షను ఉందని అధికారులైతే చెప్తున్నారు. అలానే నూతన రేషన్ కార్డు మంజూరులో గత ప్రభుత్వంలో హౌస్ ఓల్డ్ మ్యాపింగ్ చేసి ఉండి ఆ కుటుంబంలో పేర్లు అన్ని నమోదై ఉంటేనే నూతన రేషన్ కార్డ్ ముందుకు వెళ్తుందని అధికారులు చెబుతున్నారని లబ్ధిదారులు చెప్తున్నారు. గతంలో రేషన్ కార్డులో తప్పులు ఉండడంతో వాటికి తీసివేసేందుకు అవకాశం ఉంటే బాగుండేదని లబ్ధిదారులు అంటున్నారు. అలానే చౌక ధరలు డిపోల్లో గతంలో బియ్యం పంచదార కందిపప్పును కూడా ఇచ్చేవారని 4, 5 నెలలుగా కందిపప్పును కూడా రేషన్ ద్వారా ఇవ్వడం లేదని లబ్ధిదారులు చెప్తున్నారు. నూతనంగా ఇచ్చే రేషన్ కార్డ్ మంజూరు విషయంలో చిన్న చిన్న అడ్డంకులను రేషన్ కార్డ్ సైట్లో డిలీట్ ఎడిట్ ఆప్షన్లను తీసుకువస్తే నూతనంగా రేషన్ కార్డ్ తీసుకునే వారికి ఇబ్బందులు తొలుగుతాయని అంటున్నారు. జిల్లా స్థాయి అధికారులు తక్షణమే స్పందించి రేషన్ కార్డ్ మంజూరు విషయంలో కావాల్సిన ఆప్షలను కిందిస్థాయి అధికారుల ద్వారా తెలుసుకొని వాటిని పరిష్కరించాలని అప్పుడే నూతన రేషన్ కార్డు మంజూరు సజావుగా జరుగుతుందని ప్రజలు కోరుకుంటున్నారు.

కొత్తకార్డుకు తిప్పలు

తొలుత కొత్త రేషన్ కార్డు పొందాలి అంటే ప్రతి ఒక్కరు మ్యారేజ్ సర్టిఫికెట్ కలిగి ఉండాలని నిబంధనతో ప్రజలు ఒక్కసారిగా ఉక్కిరిబిక్కిరి అయ్యారు. మ్యారేజ్ సర్టిఫికెట్ ఎక్కడ తీసుకోవాలి, ఎలా తీసుకోవాలి అనే విషయం అర్థం కాక రేషన్‌కార్డు లబ్ధిదారులు అయోమ యంలో పడ్డారు. రోజుల వ్యవధిలోని రేషన్ కార్డుకు మ్యారేజ్ సర్టిఫికెట్‌తో పనిలేదని ప్రభుత్వం నిర్ణయం వారిని కొంత ఊపిరి పీల్చుకునేలా చేసింది. రేషన్ కార్డులో సభ్యులుగా ఉన్న వారికి పెళ్లి అయి పిల్లలు కలిగిన వారికి ఇప్పటికీ రేషన్ కార్డు లేక కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. సచివాలయాల్లో రేషన్ కార్డుల మార్పులు నామమాత్రంగానే ఉన్నాయి. మండలంలో సచివాలయాల అన్నిట్లో కేవలం రెండు మూడు సచివాల యాల్లో మాత్రమే రేషన్ కార్డు ప్రక్రియ జరగటం విశేషం. దీనిపై అధికారుల అజ్మాయిషి ఏ మాత్రం లేదని పలు వురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రేషన్ కార్డుల అర్జీల గడువు తేదీ పెంచాలని స్థానికులు కోరుతున్నారు.

కోర్టులు మొట్టికాయలు వేస్తున్నా బుద్ధి తెచ్చుకోవడం లేదు : మల్లాది విష్ణు

విశాలాంధ్ర-అవనిగడ్డ: కూటమి ప్రభుత్వానికి కోర్టులు మొట్టికాయలు వేస్తున్నా పాలకులు బుద్ధి తెచ్చుకోవడం లేదని మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు ఎద్దేవా చేశారు. సింహాద్రి రమేష్ బాబు స్వగృహంలో బుధవారం ఆయన విలేఖరులతో మాట్లా డుతూ గతంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యుత్ ఒప్పందం కుదుర్చుకుంటే ఇప్పుడున్న కూటమి పార్టీలు నానా యాగీ చేశాయన్నారు. కూటమి ప్రభుత్వం విద్యుత్‌ని ఎలా కొనుగోలు చేస్తూ ఒప్పందం కుదుర్చుకుందో ప్రజలకు సమాధానం చెప్పాల న్నారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్బాబు, జెడ్పీటీసీ చింతలపూడి లక్ష్మీనారాయణ, వైఎస్సార్సీపీ నాయకులు రాజనాల మాణిక్యాలరావు, గరికపాటి కృష్ణారావు పాల్గొన్నారు.

కోతులకు కొండముచ్చుతో 'చెక్'

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలంలోని చినముత్తేవిలో కోతు లను తరిమేందుకు పంచాయతీ అధి కారులు కొండముచ్చును తీసుకొచ్చింది. అవురుపూడి నుంచి బుధవారం కిరా యికి కొండముచ్చును తీసుకువచ్చి తిప్పించారు. చినముత్తేవి గ్రామపంచాయతీ అధికారులు ముందుకు వచ్చి ఆ గ్రామానికి కొండముచ్చును అక్కడ నుంచి కూలికి తెప్పించి గ్రామంలో తిప్పడంతో కొంతఉపయోగం కనబడిందని గ్రామస్తులు పేర్కొన్నారు.

మహానాడు విజయవంతం చేయాలి : కృష్ణారెడ్డి

విశాలాంధ్ర-ఎ కొండూరు : ఈ నెల 27, 28, 29 తేదీల్లో కడపలో జరిగే మహానాడును టీడీపీ నాయ కులు కార్యకర్తలు విజయవంతం చేయా లని టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు గడ్డి కృష్ణారెడ్డి కోరారు. స్థానిక విలేకర్ల తో ఆయన ఆ మాట్లాడుతూ నంద మూరి తారక రామారావు తెలుగు దేశం పార్టీ స్థాపించిన దగ్గర నుండి మహానాడు కార్యక్రమాన్ని టీడీపీ శ్రేణులు నాయకుల మధ్య పండుగల టీడీపీ కుటుంబ సభ్యులతో చేసుకుంటున్నారని అన్నారు. సీఎం నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్, రాష్ట్ర టీడీపీ అధ్యక్షుడు పల్ల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో కోటి టిడిపి సభ్యత్వాలను చేర్పిం చడంలో జిల్లా నియోజకవర్గ మండల గ్రామ పార్టీ నాయకులతో మాట్లాడి సభ్యత్వాలను చేర్పించడంలో వారు చేసిన కృషి టిడిపి పార్టీకి మరువలేనిదని గడ్డి అన్నారు. ఈ నెల 22న జిల్లా స్థాయి మినీ మహానాడును గుంటుపల్లిలో జిల్లా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారని ఈ కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

సీపీఎస్ ఉద్యోగుల ఆందోళన ఉధృతం

విశాలాంధ్ర-పెడన : సీపీఎస్ విధానాన్ని వ్యతిరేకిస్తూ సెప్టెంబర్ 1న గుంటూరు నుండి విజయవాడ వరకు భారీ ఎత్తున "పెన్షన్ మార్చ్" నిర్వహిస్తా మని ఆంధ్రప్రదేశ్ కంట్రీబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బాజీ పఠాన్, ప్రధాన కార్యదర్శి కరిమి రాజేశ్వరరావు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2004 తర్వాత ప్రభుత్వ రంగ శాఖలలో ఉద్యోగంలో చేరిన ఉద్యోగులు, ఉపాధ్యాయులు దాదాపు 3.5 లక్షల మంది ఉన్నారని సీపీఎస్ విధానం ఈ ఉద్యోగుల జీవితాలను దుర్భరం చేసిందని, గత 21 సంవత్సరాలుగా కష్టాలు, నష్టాలు, అణచివేత, ఆత్మగౌరవ భంగం తప్ప ఎటువంటి ప్రయోజనం లేదని అసోసియేషన్ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. సీపీఎస్ విధానాన్ని వ్యతిరేకిస్తూ 2015లో ఏపీసీపీఎస్ఈఎ సంఘం ఏర్పడిందని, 2017లో గ్రాట్యుటీ, ఫ్యామిలీ పెన్షన్ సాధించిందని పేర్కొంది. అయినప్పటికీ, సమస్యలు కొండలా పేరుకుపోతున్నాయని తమ సమస్యలపై శాంతి యుతంగా ప్రభుత్వానికి, అధికారులకు, పౌర సమాజానికి తెలిపేందుకు దశలవారీ నిరసన కార్యక్రమాలు చేపట్టామని అసోసియేషన్ తెలిపింది. ఈ సమావేశంలో ఏపీసీపీఎస్ ఈ ఎ సంఘం సభ్యులు, ఏపీజీ ఈ ఎ కృష్ణాజిల్లా అధ్యక్షులు పి. రాము, కార్యనిర్వాహక కార్యదర్శి సింహాద్రి రాంబాబు, ఉపాధ్యక్షులు లోకేశ్, కోటేశ్వరరావు, చిల అన్మర్, కె.వి. రమణ, దుర్గేష్, రాజేష్, రవి, బాలాజీ పరమేశ్వరరావు, సురేష్ నాయక్, కృష్ణ జిల్లా కార్యదర్శి తోట వర ప్రసాద్, బంటుమిల్లి తాలూకా కార్యదర్శి జి.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఘంటసాల పీఏసీఎస్‌లో డిజిటల్ సేవలు

విశాలాంధ్ర-ఘంటసాల : ఘంటసాల పిఎసిఎస్ లో డిజిటల్ లావాదేవీలు నిర్వహిస్తున్నట్లు కార్యదర్శి కొణతం రామకృష్ణ తెలిపారు. ఘంటసాల శ్రీ జలదీశ్వర ప్రాథమిక సహకార బ్యాంకులో నగదు చెల్లించిన ఖాతాదారులు దోనేపూడి వెంకట రామకృష్ణ చౌదరికి డిజిటల్ బిల్లును పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు బండి పరాత్పరరావు చేతులు మీదగా బుధవారం అందించారు. గ్రామ ప్రముఖులు వేమూరి ప్రవీణ్, సిబ్బంది కె.నాంచారమ్మ, కె.శ్రీనివాసరావు, ఏబిబి మీనన్ పాల్గొన్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా వృద్ధాశ్రమాల ఏర్పాటు

వృద్ధుల సంక్షేమ శాఖ రాష్ట్ర సంచాలకులు రవి ప్రకాష్

విశాలాంధ్ర-విజయవాడ: రాష్ట్ర వ్యాపితంగా వృద్ధా శ్రమాల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని వృద్ధుల, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ సంచాల కులు బి రవి ప్రకాష్‌రెడ్డి తెలిపారు. వృద్ధాప్య పింఛన్‌తో రాష్ట్రంలో లక్షల మంది పెద్దవాళ్ళు సంతోషంగా జీవిస్తూ ఉన్నారని అన్నారు. హెరిటేజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వృద్ధాశ్రమాలు, హెూమ్ కేర్ నిర్వాహకులు సుపర్ వైజర్లు, మేనేజర్లు, సంరక్షకుల శిక్షణా తరగతులు స్థానిక స్వాతంత్ర్య సమరయోధుల భవనంలో బుధవారం ఎఆయన ముఖ్య వక్తగా పాల్గొని లాంఛనంగా ప్రారంభించారు. సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మోతుకూరి వెంకటేశ్వరరావు, వాసవ్య మహిళా మండలి అధ్యక్షులు బొల్లినేని కీర్తి, హెరిటేజ్ ఫౌండేషన్ ప్రతినిధి టి రవి, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అధ్యక్షులు వేమూరు బాబురావు అధ్యక్షత వహించగా సంక్షేమ శాఖ జిల్లా సహాయ సంచాలకులు కామరాజు తగు సలహాలు సూచనలు చేశారు. కార్యక్రమంలో నాదెళ్ల సుమతీ దేవి, తదితరులు పాల్గొన్నారు

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం : గీతాంజలీ శర్మ

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరిం చుకుని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈ యోగాంధ్ర 2025 ప్రారంభించామని, నెలరోజుల పాటు జిల్లాలో యోగా కార్యక్రమాలు నిర్వహిస్తామని, యోగా సాధన వలన మనస్సుతో పాటు శరీరం అనుసంధానం కావడం వలన సంపూర్ణ ఆరోగ్యంతో ఆనందంగా ప్రశాంతమైన జీవనం సాగించవచ్చని జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ గీతాంజలి శర్మ అన్నారు. నగరంలోని జిల్లా పరిషత్ కన్వెన్షన్ హాల్లో ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం యోగాంధ్ర 2025 ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమం ఆమె జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించి మాట్లాడుతూ జాతీయ, అంతర్జాతీయ యోగా పోటీల్లో బంగారు పతకం సాధించిన శిరీషను అభినందించారు. అనంతరం ఆమె ఆధ్వర్యంలో ఆసనాలు, ప్రాణాయామాలు అందరి చేత చేయించారు. ఈ సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వం 2 కోట్ల మందితో యోగా కార్యక్రమం నిర్వహించాలని తలపెట్టిందని, జిల్లాలో ఆరోజున మంగినపూడి బీచ్‌లో పెద్దఎత్తున యోగ కార్యక్రమం నిర్వహించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయని, ప్రజలందరూ భాగస్వాములై ఆరోగ్యవంతులు కావాలని అన్నారు. యోగ సాధనతో ప్రతిఒక్కరూ మానసిక ప్రశాంతత, సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చని, ప్రజలందరూ ఆరోగ్యవంతులు కావాలని గీతాంజలీ శర్మ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ కే. చంద్రశేఖర రావు, మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, ఆర్డీఓ కే. స్వాతి, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి చిన్న నరసింహులు, జిల్లా విద్యాధికారి రామారావు, డిఎస్‌డిఓ ఝాన్సీలక్ష్మి, డిఎస్సీసిహెచ్ రాజు, ఆర్ఐఓ సాల్మన్ రాజు, ఆయుష్ శాఖ సీనియర్ వైద్యాధికారి జావేద్ ఖాన్, డా. భాగ్యలక్ష్మి, యోగా గురువులు గురునాథబాబు, చింతయ్య తదితరులు పాల్గొన్నారు.

యోగాతో శారీరక, మానసిక ఉల్లాసం



విశాలాంధ్ర-ఉయ్యూరు : యోగా సాధనతో మానసిక శారీరక ఉల్లాసం కలుగుతుందని ఉయ్యూరు రెవిన్యూ డివిజనల్ అధికారి హేలా షోరూం అన్నారు. బుధవారం మండలంలోని ఆకునూరు జెడ్పీ హైస్కూల్ ప్రాంగణంలో యోగశిక్షణను ఆమె ప్రారంభించారు. ఎంపీడీఓ జిఎస్ శేషగిరిరావు మాట్లాడుతూ యోగా ఏకాగ్రతను పెంపొందించడమే కాక ఆరోగ్యానికి ఉపకరిస్తుందని భారతీయ సంస్కృతిలో ఒక భాగమైన యోగాను ప్రతి ఒక్కరు ఆచరించాలని సూచించారు. తహశీల్దార్ సురేష్ అధికారులు సచివాలయ సిబ్బంది నాయకులు పాల్గొన్నారు.

మహానాడులో పాల్గొన్న మంత్రి, ఎమ్మెల్యేలు, ఎంపీ

విశాలాంధ్ర-నరసరావుపేట: నరసరావుపేట పట్టణంలో భువనచంద్ర టౌన్ హాలులో నిర్వహించిన పల్నాడు జిల్లా మహానాడు కార్యక్రమానికి ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు , మంత్రి గొట్టిపాటి రవికుమార్ , ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు , ఎమ్మెల్యే చదలవాడ అరవింద్ బాబు , టిడిపి పల్నాడు జిల్లా అధ్యక్షులు కొమ్మలపాటి శ్రీధర్ , ఎమ్మెల్యేలు, జీడీసీసీబి చైర్మన్ మక్కెన మల్లికార్జున రావు లు పాల్గొన్నారు. ఈనెల 27 నుండి 29 వరకు జరిగే మహానాడు ను విజయవంతం చేయాలని, సంస్థాగతంగా పార్టీ బలోపేతంపై నేతలు సభలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

యోగా కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, ప్రజా ప్రతినిధులు

విశాలాంధ్ర - అమరావతి : అమరావతిలోని ధ్యాన బుద్ద విగ్రహం ఎదురుగా ఉన్న బుద్ద వనం ప్రాంగణంలో అంతర్జాతీయ యోగా లాంచింగ్ డే సందర్భంగా.బుధవారం మండలంలోని మండల స్థాయి అధికారులు, ప్రజలు పాల్గొని యోగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అమరావతి మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు మేకల హనుమంతరావు, అమరావతి మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి పార్వతి, అమరావతి మండల తాసిల్దార్ ఎం. డానియల్ తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది, టీచర్స్ , వారి సిబ్బంది, అమరావతి మండల విద్యాశాఖ అధికారి సిహెచ్. శివ బాబు , అమరావతి ఎస్.ఐ. రాజశేఖర్.సి.ఐ. అచ్చయ్య ఏ.పి.ఓ శుభావతి , వెలుగు కృష్ణప్రియ, అమరావతి మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమంలో యోగ ఆర్గనైజింగ్ చేయుటకు అమరావతి ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల వైద్యాధికారి.డా. జైనబ్ జహ , యోగాఇన్స్ట్రక్టర్ యూబీ. గిరి స్వామి , కె. సుజాత . పార్వతీ భాయ్ యోగా కార్యక్రమం నిర్వహించారు.

మృతుడు నవీన్ అంత్యక్రియలు నేడు

విశాలాంధ్ర - గురజాల : యూరప్ దేశం సైప్రస్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన నల్లా నవీన్ (27) మృతదేహం బుధవారం అర్ధరాత్రి స్వగ్రామం గురజాల చేరుకుంది. గురజాలకు చెందిన నల్లా పేరయ్య కుమారుడు గత 18 నెలల క్రితం ఉన్నత విద్య కొరకు సైప్రస్ వెళ్లి తాత్కాలికంగా ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్నాడు. ఈ నేపథ్యంలో ద్విచక్ర వాహనంపై వెళుండగా ఈ నెల 9న జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం విధితమే. గురువారం నవీన్ అంత్యక్రియలు స్థానిక కాకతీయ స్వర్గపురి హిందూ స్మశాన వాటికలో జరగనున్నాయి.

ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటుతో ఎమ్మెల్యే ప్రవీణ్‌కు కృతజ్ఞతలు

విశాలాంధ్ర- పెదకూరపాడు: మండల పరిధిలోని గారపాడు గ్రామంలో ఎంతో కాలంగాలో వోల్టేజ్ విద్యుత్ సమస్యలతో బాధపడుతున్న గారపాడు గ్రామ ప్రజలకు భాష్యం ప్రవీణ్ సహకారంతో నాలుగుచోట్ల విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండల టిడిపి అధ్యక్షులు అత్తిమల రమేష్, తెలుగు యువ నాయకులు మెక్కం బండార్ నవీన్, పెనుమంచి రామారావు, మద్దిరాల గంగాధర్ ఎమ్మెల్యే ప్రవీణ్‌కి కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజాసంక్షేమం, వైద్యారోగ్యసేవలపై నిర్లక్ష్య ధోరణి

– ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాసా రాంబాబు

విశాలాంధ్ర - నరసరావుపేట : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి ఉద్దేశించిన సూపర్ సిక్స్ హామీలను గాలికి వదిలేయడమే కాక , సిహెచ్ఓలను సమ్మెబాట పట్టించి గ్రామీణ పేద ప్రజల వైద్య- ఆరోగ్యాలను కూడా ప్రమాదంలో పడేసిందని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాసా రాంబాబు విమర్శించారు. .స్థానిక గాంధీ పార్క్ ఎదుట గత నెల 24 నుండి కొనసాగుతున్న గ్రామీణ ఆరోగ్య అధికారుల సమ్మె శిబిరంలో ప్రజాసంఘాలతో బుధవారం పాల్గొని, పోరాటానికి మద్దతుగా ప్రచార కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కాసా రాంబాబు మాట్లాడుతూ వర్షాకాలం ఆరంభమైనందున డయేరియా లాంటి వ్యాధులు గ్రామాలలో విజృంభించే అవకాశం ఉందని, ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని , సిహెచ్‌ల న్యాయమైన కోర్కెలను ఆమోదించాలని డిమాండ్ చేశారు. ప్రజా గాయకులు కృష్ణ ,బ్రహ్మయ్య "ఈ దేశం ఎవడిది రా- ఈ దేశం మనదేరా" అనే ప్రజా పోరాట గీతం ఆలపించి అలరించారు. గాంధీ స్మారక సమితి, ఏఐటియు సి, సిఐటియు, పిడిఎం, కుల నిర్మూలన పోరాట సమితి, పి కె ఎస్, ఏపీ ఎంసీఏ నేతలు ఈదర గోపీచంద్, షేక్ సిలార్ మసూద్, నల్ల పాటి రామారావు, క్రిష్ణవై.వి., మస్తాన్, ప్రసాద్, బ్రహ్మయ్య, సిహెచ్ వోల సంఘం ఏపీఎంసీఏ పక్షాన జిల్లాఅధ్యక్షులు, అనుపమ, రాము ,పార్వతి,శివ, మస్తాన్, పెద్ద సంఖ్యలో మహిళా సిహెచ్వోలు పాల్గొన్నారు.

రైతులకు నాణ్యమైన విత్తనాలు పంపిణీ చేయాలి

- సీపీఐ ఏరియా కార్యదర్శి చక్రవరం సత్యనారాయణరాజు

విశాలాంధ్ర - రొంపిచర్ల : రైతులకు నాణ్యమైన విత్తనాలు పంపిణీ చేయాలని సిపిఐ ఏరియా కార్యదర్శి చక్రవరం సత్యనారాయణరాజు అన్నారు. మండల కేంద్రమైన రొంపిచర్లలో బుధవారం సిపిఐ రొంపిచర్ల గ్రామ శాఖ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న సిపిఐ ఏరియా కార్యదర్శి చక్రవరం సత్యనారాయణరాజు మాట్లాడుతూప్రస్తుతం భారీ వర్షాలు కురుస్తున్నాయని అన్నారు. దీనివలన పొలాలు చదును కావడం వలన రైతులు దుక్కి దున్ని, సాగుకు సిద్ధమౌతున్నారని అన్నారు. ఈ తరుణంలో ప్రభుత్వం రైతులకు రైతు భరోసా కేంద్రాల ద్వారా కల్తీ లేకుండా నాణ్యమైన విత్తనాలు పంపిణీ చేయాలని అన్నారు. స్వామి నాధన్ కమీషన్ అమలు చేసి రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని అన్నారు. సిపిఐ రొంపి చర్ల గ్రామ శాఖ కార్యదర్శిగా ముప్పూరి మధు సూదనరావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు మోహనరావు, పిడెం హుస్సేన్, సుభానీ, నాగూర్, సాంబశివ రావు తదితరులు పాల్గొన్నారు.

యువజన భానుడు రాజీవుడు

విశాలాంధ్ర - చిలకలూరిపేట : ప్రపంచంలో ఏ దేశంలో లేని యువ శక్తి భారతదేశంలో ఉందని, దేశ భవిష్యత్తు యువత భవిత మీదే ఆధారపడి ఉందని గ్రహించి నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించి వారి జీవితాలలో శాశ్వత వెలుగులు నింపిన యువజన భానుడు రాజీవ్‌గాంధీ అని రాష్ట్ర కాంగ్రెస్ మాజీ అధికార ప్రతినిధి గోవిందు శంకర శ్రీనివాసన్ అన్నారు. మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి కార్యక్రమం చిలకలూరిపేట కాంగ్రెస్ కార్యాలయంలో జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఇంటూరి భవాని వెంకటేష్ అధ్యక్షతన ఘనంగా జరిగింది. ముందుగా నాయకులు కార్యకర్తలు రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలు, పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా కన్వీనర్ అద్దంకి అనిల్ కుమార్, నియోజకవర్గ కాంగ్రెస్ సమన్వయకర్త ఎం రాధా కృష్ణ, రాష్ట్ర కాంగ్రెస్ మైనార్టీ సెల్ కార్యదర్శి షేక్ నస్రుద్దీన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు సాగి మల్లి కార్జున రావు, కాటూరి కోటేశ్వరరావు, ఎప్పాల అంజిరెడ్డి, తాళ్లూరి నాగేశ్వరరావు, రెడ్డెం నర్సి రెడ్డి, నాదెండ్ల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ బాజీ, ఎడ్లపాడు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సాగి నరసింహారావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు స్వప్న కుమార్,బాజీ, షేక్ మహమ్మద్ రఫీ పాల్గొన్నారు.

ప్రతినిత్యం యోగా సాధన చేయాలి

విశాలాంధ్ర - నూజెండ్ల : ఆనందంగా ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతినిత్యం యోగా సాధన చేయాలని ఎంపీడీవో పావులూరి ఉమాదేవి అన్నారు. యోగాంధ్ర 2025 కార్యక్రమంలో భాగంగా ఈరోజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, నూజెండ్లలో యోగ అవగాహన కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈరోజు నుండి జూన్ 21 వరకు అంటే నెల రోజులు పాటు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలతో పాటు మండలంలోని పలు గ్రామాలలో యోగ శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు యోగాంధ్ర కార్యక్రమ చైర్మన్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి పావులూరి ఉమాదేవి తెలిపారు. ఈ సందర్భంగా మండల పరిషత్ అభి వృద్ధి అధికారి మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు వేసవి సెలవులు ఉన్నందున ప్రతినిత్యం యోగా చేసుకునేందుకు అవగాహన కల్పించే కార్యక్రమాన్ని ప్రభుత్వం ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రమేష్ కుమార్, మండల విద్యాశాఖ అధికారి నలబోలు రవిచంద్ర, శిక్షణ నిర్వాకుడు వెంకట్ రత్నం, డిప్యూటీ తహసిల్దార్ బాలవెంకటేష్ ,ఏపీవో ఆంజనేయరాజు, స్వచ్ఛభారత్ మండల రిసోర్స్ కోఆర్డినేటర్ కంచర్ల సుబ్బరామయ్య, వెలుగు సీసీ కొండలు పాల్గొన్నారు.

ప్రభుత్వ టీచర్‌కు డాక్టరేట్

విశాలాంధ్ర-నాదెండ్ల: నాదెండ్ల మండలం చిరుమామిళ్ళ జడ్పీ హైస్కూల్ నందు ఉపాధ్యాయులుగా పని చేస్తు న్న శ్యామ్ కృపాకర్ నాగార్జున యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ పట్టా పొందారు. ఉపాధ్యాయులు బోధన సామర్థ్యాన్ని ప్రభావితం చేసే కారకాలపై ఒక పరిశోధన అనే అంశం పై అవగాహన కల్పించినందున ఈ డాక్టరేట్ పట్టా వచ్చింది. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు ఆయన్ని అభినందించారు.

జాన్ సెల్వి ప్రిన్సిపాల్‌కు సత్కారం

విశాలాంధ్ర- పెదకూరపాడు : అచ్చంపేట మండల పరిధిలోని తాళ్ళ చెరువు గ్రామానికి చెందిన సిల్వర్ జూబ్లీ సందర్భంగా సిస్టర్ డి జాన్ సెల్వి ప్రిన్సిపాల్ కు బుధవారం పాడి బండ్ల ఆర్.సి.యం రిటైర్డ్ ఉపాధ్యా యులు నాగభూషణ్ రెడ్డి భవనం నర్సింహా రెడ్డి, ఉపాధ్యాయులు డిజాన్‌సెల్వి దృశ్యాలవాలతో పూల మాలలతో సత్కరించారు. బుసిరెడ్డి మాస్టారు మాట్లా డుతూ కింద స్థాయి నుంచి పెద్ద స్థాయి వరకు వెతికి అందరూ మన్ననలను పొందారని గుర్తు చేశారు.

అమ్మవారి హుండీ ఆదాయం రూ.31,30,423

విశాలాంధ్ర- దుర్గి : పల్నాడు జిల్లా, దుర్గి మండల పరిధిలోని అడిగొప్పల గ్రామంలో వేంచేసి యున్న శ్రీ నిదానంపాటి శ్రీలక్ష్మీ అమ్మవారి హుండీ కానుకలను దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్త యాగంటి వెంకటేశ్వర్లు అధ్యక్షతన లెక్కించగా రూ 31,30, 423ల ఆదాయము, బంగారం 8 గ్రాములు, వెండి 384గ్రాములు వచ్చినట్లు ఆలయ అసిస్టెంట్ కమిషనర్, కార్యనిర్వాహాధికారి పి.సైదమ్మ బాయి తెలిపారు. బుధవారం ఆలయ ముఖ మండపంలో పర్యవేక్షణాధికారిగా పేటస్సెగండ్ల గ్రూప్ టెంపుల్స్ కార్య నిర్వహణాధికారి సిహెచ్ శివ నాగిరెడ్డి ఆధ్వర్యంలో హుండీల లెక్కింపు చేపట్టారు.. హుండీ లెక్కింపులో బ్యాంకు సిబ్బంది, ఆలయ సిబ్బంది, పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ యోగా మాసోత్సవం

విశాలాంధ్ర - వినుకొండ : ప్రభుత్వ ఆదేశాల మేరకు వినుకొండ పురపాలక సంఘంలో అంతర్జాతీయ యోగా మాసోత్సవ కార్య క్రమం మే 21 నుండి జూన్ 21 వరకు నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా లయోలా హై స్కూల్, ఎన్ఎస్పి సాయిబాబా గుడి ప్రాంగణం నందు మొదటిరోజు జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ. యోగా ప్రయోజనాలు అపారమైనవి, విస్తృతమైనవి. క్రమం తప్పకుండా సాధన చేయడం వల్ల శారీరక బలం మరియు సమతుల్యత మెరుగుపడతాయని ఆయన అన్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ షకీలా దస్తగిరి మాట్లాడుతూ. యోగా వల్ల ఆరోగ్యం,శ్రేయస్సు, మానసిక స్పష్టత మెరుగుపడతాయని ఒత్తిడిని తగ్గించి జీవిత సవాళ్ళు సులభంగా ఎదుర్కోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ ఇస్మాయిల్, కౌన్సిలర్లు పాపసాని బ్రహ్మయ్య , పివి సురేష్ , రెడ్డి నగేష్ , యోగా గురువులు, మున్సిపల్ సిబ్బంది , యోగా సాధకులు పాల్గొన్నారు.

15,16 వార్డులను పరిశీలించిన మున్సిపల్ చైర్‌పర్సన్

విశాలాంధ్ర - తెనాలి : పట్టణంలోని 15,16 వార్డులలో నిర్వహించిన స్పెషల్ శానిటేషన్ పనులను బుధవారం తెనాలి మున్సిపల్ ఛైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక పరిశీలించారు. మున్సిపల్ అధికారులకు శానిటేషన్ సిబ్బందికి తగు సూచనలు సలహాలనిచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కార్మికులు ప్రత్యేకంగా కాల్వల పట్ల, పరిశుభ్రత పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని చెప్పారు. పట్టణం అంతా పరిశుభ్రత పాటించేలా ప్రజలు కూడా తమ సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు, హెల్త్ ఆఫీసర్ హెలెన్ నిర్మలా, టౌన్ ప్లానింగ్ అధికారి సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

పల్లపు ప్రాంతాలు జలమయం

విశాలాంధ్ర-తాడికొండ : వాయుగుండం ప్రభావంతో బుధవారం ఉదయం ఏకధాటిగా వర్షం పడింది. ఐదు గంటలకుపైగా వర్షం కురిసింది. పల్లపు ప్రాంతాలు జలమయంగా మారాయి. రోడ్లపై నీరు చేరింది. రహదారులు బురదమయంగా మారాయి. ఉరుములతో కూడిన వర్షం పడింది. ఉక్కపోతతో ప్రజలు తల్లాడిల్లారు.

ఘనంగా మినీ మహానాడు

విశాలాంధ్ర-తాడికొండ : తాడికొండ నియోజకవర్గ మినీ మహానాడు గుంటూరు నగరంలోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం ఘనంగా జరిగింది. తెలుగుదేశం పార్టీలో పనిచేస్తూ మృతి చెందిన నాయకులు, కార్యకర్తలకు శ్రద్ధాంజలి ఘటిస్తూ మౌనం పాటించారు. పని తీర్మానాలు చేశారు. ఈ నెల 26, 27, 28వ తేదీలలో కడపలో జరిగే మహానాడును జయప్రదం చేయాలని, నియోజకవర్గం నుంచి అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ కోరారు. కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గుర్తు తెలియని మృతదేహాన్ని గుర్తించిన పోలీసులు

విశాలాంధ్ర-మంగళగిరి: పట్టణంలోని గౌతమ బుద్ధా రోడ్ మందాకిని బార్ అండ్ రెస్టారెంట్ వద్ద గుర్తుతెలియని మృతి దేహం గుర్తించినట్లు మంగళగిరి పట్టణ ఎస్సై రవీంద్ర నాయక్ తెలిపారు. బుధవారం మంగళగిరి పట్టణంలోని మందాకిని బార్ అండ్ రెస్టారెంట్ వద్ద 40 నుంచి 45 సంవత్సరాల మధ్య గల మగ వ్యక్తి గుర్తుతెలియని మృతదేహాన్ని గుర్తించినట్లు ఆయన తెలిపారు. వ్యక్తి మెరూన్ రంగు గళ్ళ చొక్కా, బ్లూ జీన్ ప్యాంట్ ధరించి ఉన్నాడు ఆచూకీ తెలిసినవారు మంగళగిరి పట్టణ పోలీస్ స్టేషన్‌లో సంప్రదించవలసినదిగా ఎస్సై రవీంద్ర నాయక్ తెలియజేశారు

టీడీపీ మహానాడును విజయవంతం చేయాలి : శ్రావణ్ కుమార్

విశాలాంధ్ర - గుంటూరు సిటీ: కడపలో జరిగే టీడీపీ మహానాడు కార్యక్రమానికి తాడికొండ నియోజకవర్గం నుండి టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని టిడిపి జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా పార్టీ కార్యాలయంలో శ్రావణ్ కుమార్ అధ్యక్షతన తాడికొండ నియోజకవర్గ మినీ మహానాడు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ తెలుగువాడి ఆత్మగౌరవానికి ప్రతీకగా పుట్టిన పార్టీ... పేద ప్రజల అభ్యున్నతి కోసం అహర్నిశలు శ్రమించే పార్టీ తెలుగుదేశం పార్టీ అని, మహానాడు అంటే తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు ఒక పండుగని తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ యొక్క లక్ష్యాలను, ఆదర్శాలను ప్రజల్లోకి మరింత ఉత్తేజంతో తీసుకెళ్లేందుకు మహానాడు ఒక ముఖ్యమైన వేదికగా నిలుస్తుందని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా పార్టీ కార్యాలయ కార్యదర్శి కంచర్ల శివరామయ్య అమరావతి రాజధాని గ్రామాలను సమగ్ర అభివృద్ధి చేయుటకు సిఆర్డిఏ ద్వారా 650 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయించిన కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేయడం, అనంతవరం వెంకటేశ్వర స్వామివారి దేవాలయ అభివృద్ధికి రూ. 10 కోట్లు నిధులు మంజూరు చేసిన తిరుమల తిరుపతి బోర్డు వారికి ధన్యవాదాలు తెలియజేసే తదితర తీర్మానాలను ఈ సమావేశంలో తీర్మానించారు. నియోజక వర్గ పరిశీలకులు చిరుమామిళ్ళ మధు, టీడీపీ నాయకులు దామినేని శ్రీనివాసరావు, కంచర్ల శివరామయ్య, నూతలపాటి రామారావు, పుట్టి రామచంద్రరావు, తలశిల ప్రసన్న కుమార్, ధనేకుల వెంకట సుబ్బారావు పాల్గొన్నారు.

బీసీలకు రక్షణ చట్టం అమలు చేయాలి

విశాలాంధ్ర - గుంటూరు సిటీ: వెనకబడిన తరగతుల (బీసీల)పై రోజురోజుకూ దాడులు పెరిగిపోతున్నాయని, బీసీలకు రక్షణ చట్టం వెంటనే అమలు జరపాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర యువజన అధ్యక్షులు కుమ్మర క్రాంతికుమార్ ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం స్థానిక బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో క్రాంతి కుమార్ మాట్లాడుతూ ఎన్నికల వాగ్దానం మేరకు ప్రభుత్వం బీసీలకు రక్షణ చట్టం అమలు చేయాలని, రాష్ట్రంలో బీసీలు 52 శాతంగా ఉన్నారని, బీసీ నిరుద్యోగుల కోసం ఎస్సీ, ఎస్టీల వలెనే బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ చేయాలని, ఉద్యోగుల ప్రమోషన్లలో కూడా రిజర్వేషన్లు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి కొల్లూరి హనుమంత రావు, తెనాలి నియోజకవర్గం బీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ వేముల కృష్ణ పాల్గొన్నారు.

ఇంజనీరింగ్ కాలేజీలో బ్యాటరీలు చోరీ

విశాలాంధ్ర - పొన్నూరు : పొన్నూరు శివారు చింతలపూడి గ్రామం పరిధిలో ఉన్న చింతలపూడి ఇంజనీరింగ్ కాలేజీలో బుధవారం తెల్లవారు జామున కంప్యూటర్ ల్యాబ్ లో ఉన్న సుమారు 20 బ్యాటరీలు చోరీకి గురయ్యాయి. సమాచారం అందుకున్న రూరల్ ఎస్సై కిరణ బాబు చాకచక్యంగా సిబ్బందితో వెళ్లి దొంగలను అదుపులోకి తీసుకోవడంతో పాటు బ్యాటరీలను స్వాధీనం చేసుకుని స్టేషన్‌కు తరలించి విచారిస్తున్నట్లు ఆయన తెలిపారు. పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

బ్యాంక్ ఆవరణలో బైక్ చోరీ

విశాలాంధ్ర - మంగళగిరి : మంగళగిరి నగరం బైపాస్ రోడ్ సమీపంలో ఇండియన్ బ్యాంక్ ఆవరణలో ఉన్న ద్విచక్ర వాహనం బుధవారం తెల్లవారుజామున చోరీ గురైంది. స్థానికులు తెలిపిన సమాచారం మేరకు గుర్తుతెలియని ఇద్దరు దొంగలు ఒక బైక్ పై వచ్చి బ్యాంకు ఆవరణలో ఉన్న సయ్యద్ కు చెందిన బైక్ ను అపహరించుకుపోయారు. ఇది ఇలా ఉండగా మంగళగిరి పట్టణంలో వివిధ ప్రాంతాలలో ఇటీవల ద్విచక్ర వాహనాలు చోరీలకు గురవుతున్నాయని నగరవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నగరంలో వివిధ ప్రాంతాలలో పలు దొంగతనాలు జరగటంపై పట్టణ పోలీసులు నిఘా పెట్టటం లేదని స్థానిక ప్రజలు విమర్శలు చేస్తున్నారు. వీటిపై పట్టణ పోలీసులు ప్రత్యేక దృష్టి పెట్టి వాహనాలు చోరీకి గురికాకుండా చర్యలు తీసుకోవాలని నగరవాసులు పట్టణ పోలీసులను కోరుతున్నారు.

ఏపీ పారిశ్రామిక రంగాన్ని అగ్రగామి చేస్తాం

ఏపీ ఐడీసీ ఛైర్మన్ దేగల

విశాలాంధ్ర- గుంటూరు వైద్యం : పారిశ్రామిక రంగంలో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలుపుతామని ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఏపీ ఐడీసీ)ఛైర్మన్ దేగల ప్రభాకర్ అన్నారు. పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్‌ను బుధవారం చైర్మన్ దేగల ప్రభాకర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి భారత్‌తో ఆయన పలు అంశాలపై చర్చించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వ నిర్వాకంతో పారిశ్రామిక రంగం కుదేలైయిందని, కార్పొరేషన్లు నీరు గారిపోయాయని, తిరిగి గాడిలో పెట్టేందుకు తగిన కృషి చేయాలని మంత్రిని కోరినట్లు దేగల ప్రభాకర్ తెలిపారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే దిశగా ప్రతి జిల్లాలో ఇండస్ట్రియల్ పార్కుల ఏర్పాటుకు తగిన ప్రణాళికను రూపొందిస్తున్నట్లు దేగల ప్రభాకర్ వెల్లడించారు.

ఆకట్టుకున్న నాటిక ప్రదర్శనలు

విశాలాంధ్ర - వినుకొండ : నందమూరి తారక రామారావు కళాపరిషత్ నాటకోత్సవాలు రెండవ రోజు మంగళవారం రాత్రి సందడిగా నిర్వహించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన గోనుగుంట్ల సత్యనారాయణ, మక్కెన చినరామయ్య కళాపరంగాణంలో జనసేన వీర మహిళలు జ్యోతి వెలిగించగా, జనసేన పార్టీ నియోజకవర్గ బాధ్యుడు కొంజేటి నాగ శ్రీను, జిల్లా కార్యదర్శి ఎన్. శ్రీనివాసరావు నటరాజ పూజ చేసి ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి అనంతరం కళాకారులు నాటికలు ప్రదర్శించారు. పొట్ల రాధాకృష్ణమూర్తి, పొరా లక్ష్మయ్య, మాదినేని ఆంజనేయులు నాటక ప్రదర్శనలను నగదు ప్రోత్సాహం అందజేశారు. కళాపరిషత్తు అధ్యక్షులు న్యాయవాది రామకోటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ముత్తినేని గిరి బాబు, కార్యక్రమ నిర్వాహకుడు మాజీ ఎంపీపీ బొల్లా వెంకట కోటయ్య వారికి సహకరించారు. సామాజిక మాధ్యమాలకు బానిస కావద్దు వాట్సప్, ఇన్స్టాగ్రామ్, ఫేస్ బుక్ వంటి సామాజిక మాధ్యమాలను అవసరం మేరకే వినియోగిస్తే నష్టం లేదు అలా కాకుండా 24 గంటలు వాటిలో మునిగి సంసారాన్ని నిర్లక్ష్యం చేస్తే ఎదురయ్యే పరిణామాలను కంటికి కంటినట్లు యువభేరి థియేటర్స్ హైదరాబాదు వారి "నా శత్రువు" నాటిక చక్కటి సందేశాన్ని ఇచ్చింది అక్కల తామేశ్వరయ్య రచించగా వద్దాది సత్యనారాయణ దర్శకత్వం వహించారు. మరో నాటిక "మా ఇంట్లో మహాభారతం" లో పాతిక ఎకరాల పొలం ఉండి వ్యవసాయం చేస్తున్న యువకులకు పెళ్లిళ్లు కావడం కష్టంగా ఉందని పదివేల జీతంతో పట్నంలో ఉద్యోగం చేస్తున్న వారిని వివాహం చేసుకోవడానికి ఆసక్తి చూపిస్తున్నారు అన్నది ఈ నాటిక ఇతివృత్తం, ఇలాగే కొనసాగితే పొలం పండించేవారు ఉండరని చివరికి బస్తా డబ్బులు ఇచ్చిన గింజలు కొనలేని పరిస్థితి దాపురిస్తుందన్న సందేశాన్ని ఇచ్చింది మద్దుకూరి ఆర్ట్స్ చిలకలూరిపేట కళాకారులు ప్రదర్శించిన హాస్య భరితమైన ఈ నాటికను మద్దుకూరి రవీంద్ర రచించగా నడింపల్లి వెంకటేశ్వర్లు దర్శకత్వం వహించారు. హైదరాబాద్ సిరిమువ్వ కల్చరల్ వారు "హక్కు" నాటికను కళాకారులు ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లికార్జునరావు పాల్గొని నాటక కళాకారులకు పారితోషకం అందజేశారు. కార్యనిర్వాహకులు ముత్తినేని గిరిబాబు, బొల్ల వెంకట కోటయ్య, లాయర్ రామకోటేశ్వరరావు, లగడపాటి వెంకట్రావు, మంద మరియబాబు, గాలి రేవతి శ్రీనివాసరావు, పెనుగొండ శ్రీనివాసరావు, లాయర్ సైదారావు, వార్డు కౌన్సిలర్ దస్తగిరి షకీలా, పీవీ సురేష్ బాబు, 32 వ వార్డు కౌన్సిలర్ వాసిరెడ్డి లింగమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

పరిపూర్ణమైన ఆరోగ్యానికి యోగాసనాలు అవసరం

విశాలాంధ్ర-దుర్గి: పరిపూర్ణ మైన ఆరోగ్యానికి ప్రతి ఒక్కరికి యోగాసనాలు అవసరమని యం.ఈ.ఓ. బెం జి మెన్ అన్నారు. బుధ వారం యోగ దినోత్సవంను పురస్కరించుకొని ప్రభుత్వం మాసోత్సవ వేడుకలను ప్రతి ప్రభుత్వ కార్యాలయ ఉద్యోగు లు నిర్వహిం చాలని ఆదేశించారన్నారు. దానిని పురస్క రించుకొని వెలుగు కార్యా ల యం లో యోగసనాల కార్యక్రమంను ప్రారంభించామన్నారు. వ్యాయమ ఉపాధ్యా యులు బండ్ల ప్రసాద్ యోగా అంటే సైన్స్, కళ ఒక దానితో మరొకటి విలీ నం అవటమే. ఆ రెండింటి కలయికే యోగా అన్నారు.ఈ యోగా పరిపూర్ణా నంగా సిద్దించాలంటే మనస్సును నిగ్రహిం చడం,ఆసనాలు వేయడం,ప్రా ణాయామం చేయడం తప్పని సరి అన్నారు. ప్రతి ఒక్కరూ రిజిస్ట్రేషన్ చేసు కోవాలన్నారు. ఎంపిడిఓ శివ ప్రసాద్ మాట్లా డుతూ మానసిక రుగ్మతల నుండి విముక్తి కలుగుతుం దని,శక్తి వంతమైన ఆలోచన లను కలిగిస్తుందని, జాగృతిని కలిగించడం, జ్ఞాపకశక్తి ని పెంచుతుందని,కండరముల కను శక్తి వంతం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డీ సత్య ప్రసాద్, గ్రామ సెక్రటరీ లు సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

నేటి జీవన శైలికి యోగ సాధన తప్పనిసరి

విశాలాంధ్ర - పిడుగురాళ్ల : మానసిక, శారీరక ఆరోగ్య పరిరక్షణకు యోగ సాధన అవసరమని యోగ గురూజీ కోట ప్రసాద్ తెలిపారు. పట్టణంలోని వాసవి కళ్యాణ మండపంలో అంతర్జాతీయ యోగ దినోత్సవ సన్నాహక కార్య క్రమంలో భాగంగా యోగ మాసోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తహసీల్దార్ మధుబాబు, పురపాలక కమిషనర్ పర్వతనేని శ్రీధర్, మార్కెట్ యార్డ్ చైర్మన్ తురక వీరస్వామి, మున్సిపల్ డిఈ పాల్గొన్నారు. ఈ సందర్భంగా యోగ అవగాహన సదస్సుకు హాజరైన అభ్యాసకులకు యోగ యొక్క ఆవశ్యకత, నేటి జీవనశైలికి నిరంతరం యోగా సాధన అవసరాన్ని తెలిపేలా బోధకులు ప్రసాద్ వివరించారు నెల రోజులపాటు ప్రతిరోజు యోగా శిక్షణ కొనసాగుతుందని ఆసక్తి గలవారు తరగతులకు హాజరై శిక్షణ పొందవచ్చని కమిషనర్ శ్రీధర్ తెలిపారు. కార్యక్రమంలో వడ్డవల్లి సాంబశివరావు, ఎల్.వి.ఆర్, వల్లంబొట్ల సాంబశివరావు స్థానిక శ్రీ వెంకటేశ్వర యోగ సేవా కేంద్రం యోగాచార్యులు ముడేల రమణారావు తదితరులు పాల్గొన్నారు.

ఎంసీ చాగ్ల జీవితం ఆదర్శప్రాయం

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : స్వాతంత్రానంతరం కేంద్ర మంత్రిగా, సుప్రీం కోర్టు మొదటి ప్రధాన న్యాయ మూర్తిగా అనేక సంచల నాత్మక తీర్పులు వెలువరించిన గొప్ప న్యాయమూర్తి, రాజనీతిజ్ఞుడు ఎంసీ చాగ్లా జీవితం వర్తమాన భవిష్యత్ తరాలకు ఆదర్శప్రాయమని ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి డాక్టర్ కేజీ శంకర్ పేర్కొన్నారు. జయ చాముండేశ్వరి పబ్లికేషన్స్ ఆధ్వర్యంలో ప్రముఖ తెలుగు అనువాదకులు కంది మళ్ల శివప్రసాద్ తెలుగీకరించిన ఎంసీ చాగల ఆత్మకథ శిశిరంలో గులాబీలు పుస్తకావిష్కరణ సభ స్థానిక లక్ష్మీపురంలోని ఆంధ్రప్రదేశ్ కాటన్ అసోసియేషన్ సమావేశ మందిరంలో పలువురు రచయితలు, సాహితివేత్తల సమక్షంలో ఘనంగా ఆవిష్కరించారు. గ్రంథావిష్కరణను అన్నమయ్య గ్రంథాలయ స్థాపకులు లంక సూర్యనారాయణ ఆవిష్కరించారు. సాహితీవేత్త రావెల సాంబ శివరావు మాట్లాడుతూ చాకుల గొప్ప రాజకీయ దురంధరుడుగా పేర్కొన్నారు. అనువాదకుడు శివప్రసాద్ చాగ్ల వ్యక్తిత్వాన్ని ఆయన సుదీర్ఘ చరిత్రను తన సిసిరంలో గులాబీలు పుస్తకం ద్వారా వివరించారని కొనియాడారు. డాక్టర్ నెల్లూరి సత్యనారాయణ మాట్లాడుతూ గొప్ప ప్రజాస్వామ్య వాది అయిన జిల్లా ఏర్పాటు వారిగా మారడానికి పాకిస్తాన్ ఏర్పడడానికి దారితీసిన పరిస్థితులను వ్యక్తులు కారణం కావడానికి ద్వారా తెగేసి చెప్పారని తెలియజేశారు. సభకు అధ్యక్షత వహించిన కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత, అరసం జాతీయ అధ్యక్షులు పెనుగొండ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ వామపక్ష ఉద్యమాల నేపథ్యంలో తెలుగులో అనువాద సాహిత్యం వెలువడిందని ప్రస్తుత తరుణంలో అనువాద సాహిత్యం తగ్గిపోవడం విచారకరమని చెప్పారు అను వాద అకాడమీ ఏర్పాటు చేయగలిగితే గొప్ప అనువాదాలు వచ్చే అవకా శం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కె.దయానంద్, ప్రజా సాహితీ దివి కుమార్, డాక్టర్ భూసురపల్లి వెంకటేశ్వర్లు, చెరుకూరి సత్యనారా యణ, రవికృష్ణ, జయచాముండేశ్వరి పబ్లికేషన్స్ కె.జయలక్ష్మి పాల్గొన్నారు.

సహకార రంగంలో 'విశాఖకు' ప్రత్యేక స్థానం

- సభ్యుల సంక్షేమానికి ప్రాధాన్యమిస్తున్నాం
- గుంటూరు 1 టౌన్ బ్రాంచ్ మహాసభలో వక్తలు

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : సహకార రంగంలో ది విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంకు లిమిటెడ్‌కు ప్రత్యేక స్థానం ఉందని బ్యాంకు డైరెక్టర్ జేవీవీ సత్యనారాయణ మూర్తి అన్నారు. ది విశాఖ పట్నం కోఆపరేటివ్ బ్యాంకు లిమిటెడ్ గుంటూరు 1 టౌన్ బ్రాంచ్ సభ్యుల మహాసభ స్థానిక ఏటుకూరు రోడ్డులోని ఫ్యాన్సీ డిస్ట్రిబ్యూటర్స్ ప్లాజా కొంజేటి శివనారాయణమూర్తి హాలులో బుధవారం జరిగింది. బ్యాంకు డిప్యూటీ ఛైర్మన్ రాఘవయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో జేవీవీ సత్యనారాయణ మూర్తి మాట్లా డుతూ ప్రస్తుతం దేశంలో నెల కొన్న పరిస్థితులు, సహకార రం గం ప్రాధాన్యతను వివరిం చారు. దేశవ్యాప్తంగా బ్యాంకింగ్ రంగంలో సహకార బ్యాంకులు అధిక శాతంలో ఉన్నాయని, వీటి ని మరింత పటి ష్టం చేసుకోవాల్సిన అవసరం ఉం దని చెప్పారు. విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంకు పాలకవర్గం కేవలం బ్యాంకు అభివృద్ధే కాకుండా సహకార రంగంలోని ఇతర బ్యాంకులను సమన్వ యం చేసుకుంటూ సహకార బ్యాంకింగ్ వ్యవస్థ బలోపేతానికి కృషి చేస్తుందని చెప్పారు. డైరెక్టర్ జి.కోటేశ్వరరావు మాట్లాడుతూ సమాజ పురోభివృద్ధి లో సహకార రంగం కీలక భూమిక పోషిస్తుందని గుర్తించిన ఐక్యరాజ్యసమితి ఈ సంవత్సరాన్ని అంత ర్జాతీయ సహకార సంవత్సరంగా ప్రక టించడం సహకార రంగం ప్రాధాన్యతను తెలియజేస్తుం దన్నారు. విశేష అనుభవం కలిగిన పాలకవర్గం సారధ్యంలో ది విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంకు తన శాఖలను విస్తరించుకుంటూ రెండు తెలుగు రాష్ట్రాలలో అతిపెద్ద సహకార బ్యాంకుగా ప్రత్యేక స్థానం సంపాదించుకుందన్నారు. సభ్యులే యజమా నులుగా ప్రజలకు విశేష సేవలు అందిస్తుందని చెప్పారు. డైరెక్టర్ ఎస్.అంజయ్య మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో నెలకొన్న వ్యత్యాసాలను తగ్గించడానికి సహకార రంగాన్ని మరింత బలోపే తం చేసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. డిప్యూటీ సీఈఓ ఎంవీ గణేష్ మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరంలో బ్యాంకు కార్యకలాపాలు, సాధించిన ప్రగతిని వివరించారు. నిర్దేశించిన లక్ష్యా లను గుంటూరు 1 టౌన్ బ్రాంచ్ అధిగమించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ మహాసభలో బ్యాంకు డైరెక్టర్ పీవీ రమణారావు, జోనల్ మేనేజర్ ఎన్ఎస్ఆర్ మూర్తి, గుంటూరు 1 బ్రాంచ్ మేనేజర్ శివకుమార్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన

టీడీపీ కార్యకర్త కుటుంబానికి బీమా అందజేత

విశాలాంధ్ర-తాడేపల్లి: రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన కొంకి మోహనరావు కుటుంబానికి రూ.5 లక్షల చెక్కును బుధవారం టీడీపీ నాయ కులు అందజేశారు. తాడేపల్లి పట్టణం అమరారెడ్డి నగర్‌కు చెందిన టీడీపీ కార్యకర్త కొంకి మోహన రావు రోడ్డు ప్రమాదంలో జనవరి 17వ తేదీన మర ణించారు. కొంకి మోహనరావు టీడీపీ సభ్యత్వం కార్డు కలిగి ఉన్నారు. దానితో ఆ కుటుంబానికి మంజూరు అయిన టీడీపీ సభ్యత్వ ఇన్సూరెన్స్ సొమ్ము రూ.5 లక్షల చెక్కును మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో స్థానిక నాయకులు మృతుని ఇంటి వద్దకు వెళ్ళి అందించారు. ఈ సందర్భంగా కోటేశ్వ రరావు కుటుంబ సభ్యులు మాట్లాడుతూ కష్టకాలం లో తమ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకున్నందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, మంత్రి నారా లోకేష్‌కు వారు కృతజ్ఞతలు తెలియ జేశారు. కష్టకాలంలో టీడీపీ సభ్యత్వమే తమ కుటుంబానికి బరోసా అయిందని మృతుడి కుటుంబ సభ్యులు తెలిపారు. తాడేపల్లి పట్టణ అధ్య క్షులు వల్లభనేని వెంకట్రావు మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ కార్య కర్తలకు ఏ కష్టం వచ్చినా కుటుంబ పెద్దల్లా ఆదు కుంటున్నారని అన్నారు. వ్యక్తిగత శ్రద్ధతో పాటు వ్యవస్థాగతంగా కార్యకర్తలకు భరోసా ఉండాలన్న ఉద్దేశ్యంతో బీమా సదుపాయం కూడా ఏర్పాటు చేశారని చెప్పారు. ఈ కార్యక్రమంలో తాడేపల్లి పట్టణ ప్రధాన కార్యదర్శి ధారదాసు, సీనియర్ నాయకులు మండవ గోపాలరావు, అద్దంకి మురళి, కొయ్యగోర మల్లేశ్వరావు,బండి వెంకన్న, ఐదవ వార్డు అధ్యక్షులు వేసపోగు పృథ్వీ, వేసపోగు పీటర్ పాల్, గోపి విజయ్, సయ్యద్ ఫజిల్, నక్కా నవీన్ రాజా, మొలబంటి వెంకటేష్, వినుకొండ సందీప్, పల్లెపోగు గంగరాజు, పెరికె అశోక్, పల్లెపోగు అరుణ్, బి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా ప్రసన్నాంజనేయ స్వామి విగ్రహం పునర ప్రతిష్ట

విశాలాంధ్ర - పెదకూరపాడు: మండల పరిధిలోని జలాల్పురం గ్రామంలో బుధవారం వేదమంత్రాలు మంగళ వాయిద్యాలు నడుమున భక్తులచే ప్రసన్నాంజనేయ స్వామి విగ్రహ పునర ప్రతిష్ట మహెూత్సవాలు వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ దంపతులు ప్రత్యేక పూజలు పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో అనా దిగా వస్తున్న సంప్రదాయంలో భాగంగా ఆధ్యా త్మిక చింతనతో ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించుకోవడం, గ్రామంలో పాడి పరిశ్రమ ఆయురారోగ్యాలు అందరూ సంతోషం గా ఉండాలని వారు ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

దస్తావేజు పోయినది

గుంటూరు సిటి, రాజేంద్రనగర్ 1వ లైను, డోరు నెం.3-28-18-114/ఎ కాపురస్తులు కామిశెట్టి రాఘవయ్య గారి కుమారుడు కామిశెట్టి సాంబశివరావు (సెల్: 78935 51222) అను నేను తెలియజేయునది.

నా పేరిటకు ది.16-06-1988న గుంటూరు జిల్లా రిజిస్ట్రారు వారి కార్యాలయంలో రిజిష్టరు కాబడిన విక్రయ దస్తావేజు నెం.4972/1988 ఒరిజినల్‌ను నేను ది.30-03-2025న గోరంట్ల, ఇన్నర్ రింగురోడ్డులోని చిల్లీస్ హెూటల్ వద్ద జిరాక్సు కోసం వెళ్ళు చుండగా పోగొట్టుకున్నాను. ఎవరికైనా సదరు దస్తావేజు నెం. 4972/1988 దొరికిన యెడల పై చిరునామాలో తెలియజేయగలరు. అలా తెలియజేసిన వారికి తగిన పారితోషికము ఇవ్వబడును.

రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఇన్‌ఛార్జీ కలెక్టర్ సమావేశం

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: ఎన్నికల సంఘం జారీ చేసిన ఉత్త ర్వుల మేరకు ఎన్ని కల నిర్వహణ, ఓటర్ల జాబితాలు రూపొందించటాన్ని మరింతగా మెరుగుపర్చాలన్న ఉద్దేశ్యంతో రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా ఎన్నికల అధికారులు ప్రతి నెల సమావేశం నిర్వహించి సలహాలు, సూచనలు స్వీకరించడం జరుగుతుందని జిల్లా ఇన్ ఛార్జీ కలెక్టర్ భార్గవ్ తేజ తెలిపారు. బుధ వారం కలెక్టరేట్ లోని మినీ శంకరన్ హాల్ లో జిల్లా ఇన్ ఛార్జి కలెక్టర్ భార్గవతేజ, జిల్లా రెవెన్యూ అధికారి ఖాజావలి, ఆర్డిఓ శ్రీనివాస రావుతో కలసి రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఇన్ ఛార్జీ కలెక్టర్ మాట్లాడుతూ రాజకీయ పార్టీలు తెలిపిన అంశాలు, సూచ నలు, సలహాలను జిల్లా స్థాయిలో పరిష్కరించే వాటిని వెంటనే పరిష్క రించటం జరుగుతుందని, రాష్ట్ర స్థాయిలోను, పాలసీలకు సంబం ధించిన అంశాలు, సలహాలపై చర్యల కోసం ఎన్నికల సంఘానికి పంపించటం జరుగుతుందన్నారు. ,

CHANGE OF NAME

We, **GRANDHI SRINIVASA GUPTA** and **GRANDHI VENKATA ANURADHA** are the parents of **GRANDHI SAI VENKATA KRISHNA HANUMANTH SRINIKHILESH KUMAR** (16 Years Minor son) (Old Name), Resident of Door No.12-27-72, Kanyaka Towers, Kothapet, Guntur -522001, Guntur District Andhra Pradesh. We have changed our son name as **GRANDHI NEKHILESH** (New Name) S/o. **GRANDHI SRINIVASA GUPTA.** Hereafter our son name is known as **GRANDHI NEKHILESH** (New Name) S/o. **GRANDHI SRINIVASA GUPTA.**

PIDUGURALLA MUNICIPALITY

E-Procurement Notice

Tender Notice No.208/PDRL/2025-26/E1, Dt : 22-05-2025

1	BPS and General Funds No. of Works/ Value	16 Nos/Rs.207.96 lakhs
2	Bid Document Download Starting Date & Time	22-05-2025 at 11:00 A.M
3	Bid Document Download End Date & Time	05-06-2025 at 03:00 P.M
4	Bid Submission Closing Date & Time	05-06-2025 at 04:00 P.M
5	Commercial Bid Opening Date & Time	05-06-2025 at 04:01 P.M

E-Tender Website: http//tender.apeprocurement.gov.in/

E-Mail ID for clarifications / Communication pdrl_mplty@yahoo.com

Sd/- P.Sridhar, Commissioner,
Piduguralla Municipality: PIDUGURALLA

23వ రోజు కొనసాగిన సీహెచ్ఓల సమ్మె

విశాలాంధ్ర - గుంటూరు వైద్యం : గ్రామీణ ప్రాంతాల్లో పని చేస్తున్న కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ చేస్తున్న నిరవధిక సమ్మె బుధవారంతో 23వ రోజుకు చేరింది. మంగళవారం ఏపీ ఎంసీపీ రాష్ట్ర కార్యవర్గంతో ఆరోగ్యశాఖ కమిషనర్, అధికారులతో జరిపిన చర్చలు విఫలమయ్యాయి. దీంతో సీహెచ్ఓల న్యాయమైన డిమాండ్లు ఏ ఒక్కటి కూడా సఫలీకృతం కాకపోవటంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సీహెచ్ఓలు సమ్మెను మరింత ఉధృతంగా కొనసాగిస్తామని ఏపీ ఎంసీపీ అసోసియేషన్ గుంటూరు జిల్లా జనరల్ సెక్రెటరీ పల్లపాటి లింగరాజు, ట్రెజరర్ కె.సంధ్య, జిల్లా నాయకులు కె.అనిత రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఆయుష్మాన్ భారత్ నిబంధనలు ప్రకారం ఉద్యోగ భద్రత కలిపించాలని డిమాండ్ చేశారు. ఎన్హెచ్ఎం ఉద్యోగులతో సమానంగా 23 శాతం వేతన సవరణ చేయాలన్నారు. రెగ్యులర్, వేతన సవరణ అంశం, ప్రొవిడెంట్ ఫండ్, పెండింగ్ ఇన్సెంటివ్స్‌లను త్వరగా విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నిరసనలో జిల్లాలోని సీహెచ్ఓలు పాల్గొన్నారు.

మీడియాపై దాడులకు పాల్పడేవారిని కఠినంగా శిక్షించాలి

విశాలాంధ్ర - చిలకలూరి పేట : మీడియాపై దాడులకు పాల్పడేవారిని కఠినంగా శిక్షించాలని ఏపీయూడబ్ల్యూజే నాయకులు డిమాండ్ చేశారు. సాక్షి టీవీ ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రతినిధి అశోక్‌వర్ధన్‌పై కారెంపూడిలో టీడీపీ వర్గీయులు దాడి చేయడాన్ని నిరసిస్తూ ఏపీయూడబ్ల్యూజే అనుబంధ చిలకలూరిపేట ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం తహశీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో నాల్గో స్థంభంగా పరిగణించే మీడియా స్వేచ్ఛపై దాడులు జరగడాన్ని ప్రతి ఒక్కరూ తీవ్రంగా ఖండించాలని కోరారు. ఎక్కడైతే మీడియా ప్రతినిధులపై దాడి జరుగుతుందో ఆ వెంటనే ప్రభుత్వం చర్యలు తీసుకుంటే ఇలాంటి దుర్ఘటనలు పునరావృతం కావన్నారు. ప్రభుత్వం, పోలీసులు జర్నలిస్టులపై దాడికి పాల్పడేవారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ పుల్లగూర భక్తవత్సలరావు, ఏపీయూడబ్ల్యూజే స్టేట్ కౌన్సిల్ మెంబర్ షేక్ జిలాని,జిల్లా కమిటీ సభ్యులు షేక్ అల్లాబక్షు, చిలకలూరిపేట ప్రెస్‌క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు అన్నలదాసు శేషగిరి, షేక్ అబ్దుల్ సత్తార్, సభ్యులు కాట్రు శ్రీనివాసరావు, షేక్ హసన్‌వలి, షేక్ కరిముల్లా, దార్ల బుజ్జిబాబు, మలాల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వైట్ హౌస్‌ను ప్రారంభించిన ఎమ్మెల్సీ సోము వీర్రాజు

విశాలాంధ్ర - మంగళగిరి : మంగళగిరి గౌతమ బుద్ధా రోడ్డు ఆటోనగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన వైట్ హౌస్(స్నాక్స్ స్టాటర్స్, ప్రైవేట్ థియేటర్, పార్టీ రూమ్స్)ను ఎమ్మెల్సీ సోము వీర్రాజు బుధవారం ప్రారంభించారు. అనంతరం వీర్రాజు మాట్లాడుతూ ప్రస్తుతం మార్కెట్‌లో ఉన్న ఆహార పదార్థాలకు భిన్నంగా పోషక విలువలతో కూడిన ఆరోగ్య కరమైన ఆహారాన్ని అందించేందుకు వైట్ హౌస్ ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఆర్డరు ఇచ్చిన స్వల్ప వ్యవధిలోనే తయారు చేసి ఆహారాన్ని వినియోగదారులకు అందించటం జరుగుతుందని అన్నారు. తక్కువ స్థలంలో వినోదం కోసం సినిమాలు, జన్మదిన వేడుకలు జరుపుకునేందుకు అవసరమైన హాలు, రూమ్స్ చక్కగా ఏర్పాటు చేసిన రాకేష్‌ను వీర్రాజు అభినందించారు. కొత్త కాన్సెప్ట్‌తో వినియోగదారులకు ఒకే చోట విందు, వినోదం, వేడుకలు ఏర్పాటు చేసుకునే అవకాశం కల్పించడం అభినందనీయమని అన్నారు. పద్మశాలి వెల్ఫేర్ కార్పొరేషన్ డెవలప్‌మెంట్ చైర్మన్ నందం అబద్దయ్య మాట్లాడుతూ వేగంగా అభివృద్ధి చెందుతున్న మంగళగిరిలో ప్రైవేట్ థియేటర్ పార్టీ రూమ్స్ సదుపాయంతో వైట్ హౌస్ ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మెడికల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చిలపల్లి శ్రీనివాసరావు, ఇసునూరు అనిల్ చక్రవర్తి, రమేష్, వైట్ హౌస్ టీం తదితరులు పాల్గొన్నారు.

నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి: సీపీఐ

విశాలాంధ్ర - తాడేపల్లి : కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలని, అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల వాగ్దానాలను వెంటనే అమలు చేయాలని సీపీఐ మంగళగిరి నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య అన్నారు. బుధవారం సాయంత్రం మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలోని చిర్రావూరులో మక్కుపాటి గోపి అధ్యక్షతన చిర్రావూరు శాఖ మహాసభ జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా సీపీఐ మంగళగిరి నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, సహాయ కార్యదర్శి కంచర్ల కాశయ్య, తాడేపల్లి మండల ఏరియా కార్యదర్శి ముసునూరు సుహాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంగళగిరి నియోజకవర్గంలో పేద ప్రజలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని మొదటి నుంచి సీపీఐ పోరాటం చేస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఆరు గ్యారెంటీలను తక్షణమే అమలు చేయాలని అన్నారు. సీపీఐ నిర్వహించే ప్రజా ఉద్యమాలలో ప్రజలను భాగస్వామ్యం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మంగళగిరి మండల కార్యదర్శి జాలాది జాన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

చిర్రావూరు సీపీఐ శాఖ నూతన కమిటీ ఎన్నిక: అనంతరం చిర్రావూరు సీపీఐ శాఖ నూతన కమిటీని ఎన్నుకున్నారు. శాఖ కార్యదర్శిగా కూరపాటి సింగయ్య, కమిటీ సభ్యులుగా మక్కుపాటి గోపి, మక్కుపాటి వీర రాఘవరావు, కూరపాటి పరిశుద్ధ రావులను ఎన్నుకున్నారు.

ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం

విశాలాంధ్ర - రెంటచింతల: మంచికల్లు గ్రామానికి సంబంధించిన శాఖ సమావేశాన్నీ బుధవారం మంచికల్లు గ్రామంలో నిర్వహించారు. ఈ సమావేశానికి సీపీఐ పార్టీ పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి షేక్ హుస్సేన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా హుస్సేన్ మాట్లాడుతూ సిపిఐ పార్టీ ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం చేస్తూనే వుండాలని,పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేస్తూ,సభ్యత్వ నమోదు పెరిగే విధంగా చూడాలని పిలుపు నిచ్చారు.అనంతరం మంచికల్లు శాఖ సెక్రెటరీగా యేలూరి నాగార్జున, జాయింట్ సెక్రెటరీగా చేవూరి శ్రీనివాసరావు, 7 మంది కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. 25 మంది సభ్యత్వ నమోదు చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కేతావత్ రంగనాయకులు, కమిటీ సభ్యులు యేలూరి రామారావు, కొమరగిరి సురేష్, కమ్మరిపల్లి శంకర్‌రావు, చేవూరి కోటేశ్వరరావు, చేవూరి లింగారావు, పొట్లూరి అంకమ్మ రావు, యేకసిరి హనుమంత రావు, రంగస్వపాలెం ఆంజనేయులు తదితర్లు పాల్గొన్నారు.

యోగా ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలి

విశాలాంధ్ర-నరసరావుపేట: ప్రపంచానికి భారత దేశం అందించిన గొప్ప విద్య యోగాను ప్రతి ఒక్కరూ జీవితంలో భాగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు పిలుపునిచ్చారు. రోజుకు 30 నిమిషాలు యోగాకు కేటాయించడం ద్వారా మానసిక ఆరోగ్యం, శారీరక ఆరోగ్యం మెరుగవుతాయన్నారు. జూన్ 21న నిర్వహించే 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సన్నాహక కార్యక్రమాల్లో భాగంగా నెలరోజుల యోగాంధ్ర మహోత్సవ కార్యక్రమాన్ని స్థానిక డా.కోడెల శివప్రసాద్ క్రీడాప్రాంగణంలో 1000 మందితో యోగా చేయడం ద్వారా జిల్లాలో లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నేటి నుంచి నెలరోజుల పాటూ జిల్లాలోని అన్ని వయసుల వారూ యోగా సాధన చేయాలన్నారు. 30 రోజుల పాటూ యోగా సాధన చేయడం వల్ల అది ఒక అలవాటుగా మారుతుందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆలోచనకు అనుగుణంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు యోగాంధ్ర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు.

సమాజ హితం కోసం యోగా: ఎస్పీ కంచి శ్రీనివాసరావు

యోగా సాధన చేయడం ద్వారా మానసిక బలహీనతలు, ఉద్వేగాలు, ఉద్రేకాలను అదుపులో ఉంచుకోవచ్చని ఎస్పీ కంచి శ్రీనివాస రావు తెలి పారు. యోగాంధ్ర వంటి సామూహిక యోగా కార్యక్రమం సమాజంలో ఐక్యతను పెంపొందిస్తుందన్నారు. ప్రముఖ యోగా ప్రచార కులు కూనంశెట్టి వెంకట జనార్ధన్, యోగా బోధకులు ఆనంద రాముడు, డైట్ అధ్యాపకులు అజయ్ కుమార్ లకు శాలువాలతో జిల్లా కలెక్టర్, ఎస్పీ సత్కరించారు. కార్యక్రమం లో డీఆర్వో మురళి, ఆర్డీవో మధులత, జిల్లా అధికారులు, యోగా ఔత్సాహికులు పాల్గొన్నారు.

రాజీవ్ గాంధీకి నివాళి

విశాలాంధ్ర- గుంటూరు కలెక్టరేట్ : భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి గుంటూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం జరిగింది. ఈ సందర్భంగా రాజీవ్‌గాంధీ చిత్రపటానికి నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత కాంగ్రెస్ పార్టీ సెక్రెటరీ, గుజరాత్ రాష్ట్ర ఇన్‌చార్జ్ ఉషారాణి, ఏపీసీసీ ప్రధాన కార్యదర్శి గద్దం పాల్ విజయ్ కుమార్, గుంటూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, కార్యాలయ అడ్మిన్ బిళ్ళా సునీల్, మాజీ జడ్పీ చైర్‌పర్సన్ కూచిపూడి విజయ, గాది నాగేశ్వరరావు, జొన్నలగడ్డ వెంకట్ రెడ్డి, కాకాని నాగేశ్వరరావు, శ్రీనివాసరావు, షేక్ కరీం, తిరుమలరావు, షేక్ ఖాదర్ వలీ, కొండయ్య, షేక్ బాషా తదితరులు పాల్గొన్నారు.

యోగాంధ్ర-2025 విజయవంతానికి చర్యలు : ఇన్ చార్జ్ కలెక్టర్ భార్గవ్ తేజ

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: యోగాంధ్రా 2025 కార్యక్రమం విజయవంతం చేసేలా అధికారులు అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా ఇన్ చార్జ్ కలెక్టర్ భార్గవ్ తేజ అధికారులకు సూచించారు. మే 21 నుండి జూన్ 21వ తేదీ వరకు నెల రోజుల పాటు యోగా మాసంగా పాటిస్తూ యోగా సాధనపై జిల్లా స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. బుధవారం స్థానిక ఎన్టీఆర్ ఇండోర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి యోగ ఓరియంటేషన్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఇన్ చార్జ్ కలెక్టర్ భార్గవ్ తేజ, శాసన మండలి సభ్యులు ఆలపాటి రాజేంద్ర ప్రసాద్, రాష్ట్ర మహిళ కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ, నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర, డిప్యూటీ మేయర్ సజీల, జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కే ఖాజావలి, ఆర్డీఓ శ్రీనివాసరావు, వివిధ యోగా అసోసియేషన్ ప్రతినిధులు, ఇతర జిల్లా అధికారులతో కలిసి యోగాసనాలు సాధన చేశారు. ఈ సందర్భంగా ఇన్ చార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ యోగాంధ్ర-2025 థీమ్ తో నెల రోజుల పాటు వివిధ ప్రాంతాల్లో అంతర్జాతీయ యోగా దినోత్సవంపై అవగాహన కార్యక్ర మాలు నిర్వహిస్తామని తెలిపారు. ప్రముఖులు, మహిళలు, విద్యార్థినీ విద్యార్థులు, ఇతర రంగాలకు చెందిన వ్యక్తులతో ప్రజలను యోగాకు సన్నద్ధం చేసేలా కార్యక్రమాలు నిర్వహిస్తామని, యోగా దినోత్సవంలో ప్రజలందరూ పాల్గొ నాలని పిలుపునిచ్చారు. మండల స్థాయిలో నిర్వహించే కార్యక్రమాల్లో స్థానిక ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు ఇతర ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేయడం జరుగుతుంది తెలి పారు. జిల్లా దేవాలయ శాఖ పరిధిలోని అన్ని దేవాలయాల్లోనూ ఈ నెలరోజుల పాటు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ వైద్య అధికారులు, వివిధ యోగ అసోసియేషన్ ప్రతినిధులు సభ్యులు, ఇతర జిల్లా అధికారులు, సిబ్బంది స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

కొల్లి నాగేశ్వరరావుకు రైతు సంఘం నివాళి

విశాలాంధ్ర - గుంటూరు కలెక్టరేట్ : నీటి పారుదల ప్రాజెక్టుల నిర్మాణం కోసం ఉద్యమించిన అఖిల భారత కిసాన్ సభ మాజీ జాతీయ ఉపాధ్యక్షులు కొల్లి నాగేశ్వర రావు 5వ వర్ధంతి గుంటూరు మల్లయ్య లింగం భవన్‌లో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుసంఘం నాయకులు నాగేశ్వర రావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిం చారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కొల్లి రంగారెడ్డి, పచ్చల శివాజీ మాట్లాడుతూ 30 ఏళ్ల పాటు ఉమ్మడి ఏపీ రైతు సంఘం ప్రధాన కార్యదర్శిగా పనిచేశా రని చెప్పారు. విశాఖ ఉక్కు ఉద్యమంలో కీలక పాత్ర పోషిం చారని గుర్తుచేశారు. విత్తన కంపెనీల ఆగడాలపై అనేక పోరా టాలు చేశారని కొనియాడారు. ఈ కార్యక్ర మంలో సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యా ద్రి, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కంజుల విఠల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పరిశోధనలతో బోధనకు పదును

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): నిరంతరమైన పరిశోధన, నూతన అంశాల పట్ల అన్వేషణ దృక్పథం అధ్యాపకుల బోధనను మరింత ఉన్నతంగా తీర్చిదిద్దుతాయని కేబీఎన్ కళాశాల కార్యదర్శి డాక్టర్ టి.శ్రీనివాసు అన్నారు. కళాశాల పిజి కంప్యూటర్స్ విభాగాధిపతి డాక్టర్ మల్లాది వి. టి. రామ్ పవన్ తైవాన్ లోని ఎన్. కె. యు. ఎస్. టి విశ్వవిద్యాలయం నుంచి పోస్ట్ డాక్టరల్ ఫెలోషిప్ అందుకున్న సందర్భంగా బుధవారం కళాశాలలో అభినందన సభ జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ తమ అధ్యాపకుడు ప్రతిష్ఠాత్మకమైన పోస్ట్ డాక్టరల్ ఫెలో షిప్ పొందటం తమ కళాశాలకు గర్వకారణం అన్నారు. హిందూ హై స్కూల్స్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి. నారాయణరావు మాట్లాడుతూ పవన్ కుమార్ 'డిజైన్ అండ్ డెవలప్మెంట్ ఆఫ్ డీప్ లెర్నింగ్ మెథడ్ ఫర్ క్లాసిఫికేషన్ అండ్ డిటెక్షన్ ఆఫ్ కోలోరెక్టల్ క్యాన్సర్' అనే అంశంపై చేసిన పరిశోధనకు గాను ఫెలోషిప్ అందుకున్నారన్నారు. పవన్ రాసిన పరిశోధన పత్రాలు అనేక అంతర్జాతీయ పత్రికల్లో ప్రచురితమయ్యాయని చెప్పారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జి. కృష్ణవేణి మాట్లాడుతూ కేవలం బోధనకు పరిమితం కాకుండా పవన్ కుమార్ తన విద్యార్థులను కూడా కంప్యూటర్ రంగంలో పరిశోధకులుగా తీర్చిదిద్దారని, విద్యార్థులలో అన్వేషణ నైపుణ్యాలు పెంపొందించేలా బోధిస్తారని ప్రశంసించారు. వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎం వెంకటేశ్వరరావు, పి. ఎల్. రమేష్ కూడా తమ ప్రసంగాల్లో పవన్ కుమార్ చేసిన పరిశోధనలు, బోధనలో ఆయన చేస్తున్న ప్రయోగాలను అభినందిస్తూ ప్రసంగించారు. హిందూ హై స్కూల్స్ కమిటీ జనరల్ సెక్రెటరీ గోపిశెట్టి మల్లయ్య తదితరులు పవన్ కుమార్ ను అభినందించారు.

ఘనంగా ప్రపంచ 'టీ' దినోత్సవం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): జయహో వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం విజయవాడ గాంధీనగర్‌లో ప్రపంచ టీ దినోత్సవాన్ని ఘనంగా జరిపారు. వాహనదారులకు, స్థానిక ప్రజలకు టీ పంపిణీ చేశారు. జయహో వాకర్స్ క్లబ్ ప్రెసిడెంట్ కొల్లా జయశ్రీ(న్యాయవాది), సెక్రెటరీ రమాదేవి, ట్రెజరర్ ఆంజనేయ రాజులు మాట్లాడుతూ అంతర్జాతీయ టీ దినోత్సవాన్ని ప్రతి ఏడాది మే 21వతేదీన జరుపుకుంటామన్నారు. చిన్న తేయాకు ఉత్పత్తిదారులకు సరసమైన ధరలు వంటి సమస్యలను పరిష్కరించడానికి ఆసియా, ఆఫ్రికాలోని కార్మిక సంఘాలు, చిన్న తేయాకు రైతులు, పౌర సమాజ సంస్థలు 2005లో అంతర్జాతీయ తేయాకు దినోత్సవ ప్రచారాన్ని ప్రారంభించాయన్నారు. దీంతో ఆ తర్వాత యునైటెడ్ స్టేట్స్ 2019లో అంతర్జాతీయ టీ దినోత్సవాన్ని ఏర్పాటు చేసిందన్నారు. వాకర్స్ క్లబ్ ద్వారా పదేళ్లుగా వేసవి కాలంలో మజ్జిగ పంపిణీ చేస్తున్నామన్నారు. 37రోజులుగా మజ్జిగ పంపిణీ చేశారని, ఇలా 60 రోజులు చేస్తారన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికులకు జీతాలు చెల్లించాలి

విశాలాంధ్ర - గుడివాడ : మధ్యాహ్న భోజన కార్మికులకు గత నాలుగు నెలలుగా బకాయి పడిన జీతాలను తక్షణమే చెల్లించాలని సి.ఐ.టి.యు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్.సి.పి.రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద విలేకరులతో మాట్లాడుతూ కొద్దిపాటి జీతాలతో అర్ధాకలితో జీవిస్తున్న మిడ్డే మీల్స్ కార్మికులకు జీతాలు నిలిపివేయడం భావ్యం కాదన్నారు. ఈ సమావేశంలో మిడ్డే మీల్స్ సంఘ అధ్యక్షురాలు లూర్దుమేరీ, నాయకులు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నాట్యకళాపీఠంలో విద్యార్థుల ప్రవేశాలు ఎప్పుడో?

విశాలాంధ్ర-కూచిపూడి : పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఇప్పటిదాకా హైదరాబాద్ ప్రధాన కేంద్రంగా కొనసాగగా తాజాగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో రాష్ట్రంలోని రాజమహేంద్రవరంలో ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ లభించడంతో దాని పరిధిలోని కృష్ణాజిల్లాలోని కూచిపూడి శ్రీ సిద్ధేంద్రయోగి నాట్యకళాపీఠంలో ఈ విద్యా సంవత్సరం నుంచి నాట్యకోర్సుల ప్రవేశాలకు అనుమతులు లభించే అవకాశాలు ఉన్నాయని పలువురు తమ ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన తర్వాత జరిగిన పరిణామాల దృష్ట్యా ఇప్పటిదాకా తెలుగు విశ్వ విద్యాలయం హైదరాబాదులో కొనసాగిన సంగతి విదితమే!! అప్పటినుంచి ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్న ఆంధ్రప్రదేశ్.లోని మూడు పీఠాలుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన క్యాబినెట్ సమావేశం లో తీసుకున్న నిర్ణయంతోఊపిరిపోసి కళకళలాడే అవకాశాలు మెండుగా కనబడుతున్నాయి. ప్రస్తుతం వేసవి సెలవుల్లో గల నాట్య కళా పీఠం లో గతంలో నిర్వహించిన మాదిరిగా కూచిపూడి నాట్యంలో సర్టిఫికెట్, డిప్లమో, సాత్వికాభినయం, యక్షగానం కోర్సులతోపాటు కర్ణాటక సంగీతంలో కూడా ప్రవేశాలు లభించవచ్చునేఆశాభావం అటునాట్య విద్యార్థులలో, ఇటు అధ్యాపకులతో పాటు నాట్యాభిమానులలో వెల్లడవుతోంది. గత సంవత్సరంలో హైదరాబాదులోని సురవరం ప్రతాపరెడ్డి (పొట్టి శ్రీరాములు) తెలుగు విశ్వవిద్యాలయం కోర్సులకు అనుమతులు ఇవ్వకపోవడంతో ఏ కోర్సులకు ప్రవేశాలుజరగకపోగా ఎంపిఏ కోర్సులో పరీక్షలు పూర్తివటంతోవిద్యార్థులకొరత ఏర్పడింది. ఈ విశ్వవిద్యాలయం ఆంధ్రప్రదేశ్ లో ప్రారంభమవటంతో కూచిపూడి (కృష్ణాజిల్లా), శ్రీశైలం, రాజమహేంద్రవరం పీఠాలకు మహర్దశ లభించవచ్చునని పరిశీలకుల భావన. సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో మంత్రివర్గం తీసుకొని నిర్ణయంతో కూచిపూడి నాట్యకళాపీఠంప్రధానా చార్యులు డాక్టర్ ఎం శ్రీనివాసరావుతో పాటు అధ్యాపక అధ్యాపకేతర సిబ్బందిహర్షం వ్యక్తం చేస్తున్నారు.

ట్రాక్ అండ్ ట్రేస్ యంత్రాంగం అమలును స్వాగతించిన పీఎంఐ ఇండియా

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ఫిలిప్ మోరిస్ ఇంటర్నేషనల్ ఇంటర్నేషనల్ కంపెనీకు భారతదేశంలోని అనుబంధ సంస్థ ఐపీఎం ఇండియా, ప్యాక్-లెవల్ ట్రాక్ అండ్ ట్రేస్ విధానాన్ని అమలు చేయాలనే భారతదేశం నిర్ణయాన్ని అక్రమ పొగాకు వాణిజ్యానికి వ్యతిరేకంగా మార్పుకు నాంది పలికే పేర్కొంది. అక్రమ వాణిజ్యాన్ని నియంత్రించే విధానాన్ని ఆధునీకరించే దిశలో ఇది ఒక ప్రధాన అడుగు అని అభివర్ణించింది. కేంద్ర వస్తువులు, సేవల పన్ను చట్టంలోని సెక్షన్ 148ఏ కింద ఆమోదం పొందిన ఈ సంస్కరణ, ఆదాయాన్ని రక్షించేందుకు, చట్టాన్ని కఠినంగా జారీ చేసేందుకు, భారతదేశంలో పొగాకు మార్కెట్‌కు ఎక్కువ పారదర్శకతను, బాధ్యతను తీసుకువచ్చేందుకు ఒక సాహసోపేతమైన చర్యను సూచిస్తుంది. సిగరెట్ ప్యాక్‌లతో ప్రారంభించి, అక్రమ పొగాకు వ్యాపారాన్ని అరికట్టడానికి ప్రభుత్వం ఒక తెలివైన, అధిక-ప్రభావ వ్యూహాన్ని ఎంచుకుంది. ప్రతిపాదిత యంత్రాంగం ప్యాక్‌లపై ప్రత్యేక గుర్తింపు గుర్తులను చేర్చే అవకాశం ఉంది. ఇది చట్టాన్ని జారీ చేసే సంస్థలకు పన్ను చెల్లించిన ఉత్పత్తుల నుంచిచట్టవిరుద్ధమైన ఉత్పత్తులను సులభంగా వేరు చేయడానికి వీలు కల్పిస్తుంది. రిటైల్ షెల్ఫ్‌లు, సప్లయ్ చైన్లు, క్షేత్రస్థాయి కార్యకలాపాల పర్యవేక్షణను బలోపేతం చేస్తుంది. ప్రతిపాదిత ట్రాక్ అండ్ ట్రేస్ యంత్రాంగం తక్షణ ప్రభావం కోసం రూపొందించిన ఆచరణాత్మక, వాస్తవ ప్రపంచ పరిష్కారం, మరింత ఆధునిక, సాంకేతికత ఆధారిత నియంత్రణ వ్యవస్థకు కీలకమైన పునాది కానుంది.

28న గన్నవరంలో జాబ్ మేళా

విశాలాంధ్ర-గన్నవరం : నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఈనెల 28వ తేదీ జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ప్రతినిధులు తెలిపారు. గన్నవరం నియోజకవర్గంలోని యువతకు స్థానికంగా ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ఆదేశాల మేరకు గన్నవరంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో ఉదయం 9 గంటల నుండి ఈ జాబ్ మేళా జరుగుతుందన్నారు. ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించే ఈ జాబ్ మేళాలో 7వ తరగతి నుంచి 10వ తరగతి, ఇంటర్, డిగ్రీ, ఐటిఐ, పాలిటెక్నిక్ పాస్ అయిన యువతీ యువకులు ఈ జాబ్ మేళాకు హాజరై తమ విద్యార్హతలకు తగిన ఉద్యోగాన్ని పొందాలని వారు సూచించారు. ఈ జాబ్ మేళాలో కృష్ణ, ఎన్టీఆర్, ఏలూరు జిల్లాలోని పదికి పైగా ప్రైవేట్ కంపెనీల ప్రతినిధులు పాల్గొని తమ కంపెనీ అవసరాలకు కావాల్సిన యువతను ఎంపిక చేస్తారని చెప్పారు. ఆసక్తిగల అభ్యర్థులు తమ విద్యార్హతల ఒరిజినల్ సర్టిఫికెట్స్, ఫోటో స్టార్ట్ కాఫీలు ఆధార్ కార్డు వెంట తెచ్చుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 9494005725, 6300618985, 9666654641లో సంప్రదించాలని సూచించారు. ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ తన క్యాంపు కార్యాలయంలో జాబ్ మేళా కరపత్రాలను ఆవిష్కరించారు.

కొల్లూరికి కొణిజేటి రోశయ్య మెమోరియల్ జాతీయ అవార్డు



విశాలాంధ్ర-పెదన : పెదన పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు డా. కొల్లూరి సత్యనారాయణ (చిన్నా) ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి హోంశాఖ వైద్యశాఖ ఆర్థిక శాఖ జౌళి శాఖ విద్యుత్ శాఖ గృహ నిర్మాణ శాఖ తదితర మంత్రి పదవులను ఎంతో సమర్థవంతంగా పనిచేసిన రాజకీయ ఉద్దండుడు కొణిజేటి రోశయ్య మెమోరియల్ జాతీయ అవార్డును డా. కొల్లూరి అందుకున్నారు. నటరత్న డా నందమూరి తారకరామారావు 102వ జయంతి, దర్శకరత్న దాసరి నారాయణరావు 78వ జయంతిని పురస్కరించుకొని విశాఖపట్నం కి చెందిన దాసరి నారాయణరావు కల్చరల్ అకాడమీ విశాఖరత్న కళాపరిషత్ వారు విశాఖపట్నం జిల్లా పౌర గ్రంథాలయంలో నిర్వహించిన అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో పెదన పట్టణ పరిసర ప్రాంత పేద ప్రజలకు తన సొంత నిధులతో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న డా. కొల్లూరి నిస్వార్థ సేవలను గుర్తించిన దాసరి నారాయణరావు కల్చరల్ అకాడమీ విశాఖరత్న కళాపరిషత్ వ్యవస్థాపకులు సినీ దర్శకులు పి ఏ భాస్కర రావు ప్రతిభ సేవా సంస్థ వ్యవస్థాపకులు అదవి రాజు తదితరులు డా. కొల్లూరిని వస్త్ర కిరీటం దుశ్శాలువ తో ఘనంగా సత్కరించి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య మెమోరియల్ జాతీయ అవార్డును సేవా రంగంలో డా. కొల్లూరికి అందజేశారు.ఈ సందర్భంగా డా. కొల్లూరి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య సామాజిక వర్గంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య మెమోరియల్ జాతీయ అవార్డును సేవా రంగంలో అందుకున్న ప్రథమ వ్యక్తిని కావడం ఎంతో సంతోషంగా ఉందని నాకు ఈ వార్డును అందజేసిన నిర్వాహకులకు డా. కొల్లూరి కృతజ్ఞతలు తెలియజేశారు ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ కృష్ణాజిల్లా ఆర్యవైశ్య సంఘం స్వచ్ఛంద సేవ ప్రతినిధులు తో పాటు పట్టణ పుర ప్రముఖులు పలువురు డా. కొల్లూరికి అభినందనలు తెలియజేశారు.